నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం | ఫిబ్రవరి 09, 2025 | www.navatelangana.com



విశాఖ అగ్రపీఠాధిపతిగా వరంగల్ బిషప్ ఉడుమల బాల నియామకం

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయ ప్రతినిధి:

విశాఖపట్నం అగ్రపీఠాధిపతి (ఆర్చ్ బిషప్)గా వరంగల్ క్యాథలిక్ బిషప్ డాక్టర్ ఉడుమల బాల నియమితులయ్యారు. శనివారం సాయంత్రం 4.30 గంటలకు విశాఖపట్నం ఆర్చ్ బిషప్‌గా డాక్టర్ ఉడుమల బాల ఎంపికైనట్లు ఫాతిమానగర్ ఫాతిమా కెథిడ్రల్ చర్చిలో అధికారికంగా నున్షియో పోలార్డో గెరిల్లి జారీ చేసిన నియామక పత్రాన్ని డయసీస్ వీవన్స్‌లర్ ఫాదర్ కొమ్మారెడ్డి జోసెఫ్ చదివి వినిపించారు. గత 13 ఏండ్లుగా ఉడుమల బాల వరంగల్ క్యాథలిక్ బిషప్‌గా కొనసాగుతున్నారు. వీరి హయాంలో ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజీకి అనుమతులు లభించడంతో ఒక పక్క మెడికేర్ ఆసుపత్రి, మరోవైపు మెడికల్ కాలేజీ, ఫాదర్ కొలంబో నర్సింగ్ కాలేజీ, పారా మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడంలో బిషప్ ఉడుమల బాల కీలక పాత్ర పోషించారు. ఫాదర్ కొలంబో హెల్త్ సిటీగా నామకరణం చేశాకే అన్నింటికీ అనుమతులు వచ్చాయని డయాసీస్ అధికారులు తెలిపారు. బిషప్ ఉడుమల బాల నేతృత్వంలో డయాసీస్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని ఫాదర్లు తెలిపారు.

● ఉద్వేగానికి గురైన బిషప్ ఉడుమల బాల

విశాఖపట్నం ఆర్చ్ బిషప్‌గా నియమితులైనట్లు అధికారిక ప్రకటన విన్నాక వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుమల బాల తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పీఠంతో వున్న అనుబంధం మరువలేనిదన్నారు. ఇక్కడి నుండి వెళ్లిపోవడం బాధాకరమని, కొంత సమయం కావాలని అడిగానని, అందుకు అనుమతించలేదన్నారు. ఒకవైపు బాధ, మరోవైపు సంతోషం వున్నా, చివరి వరకు వరంగల్‌లోనే వుంటానని భావించానన్నారు. నాకు సహకరించిన గురువులకు, సిస్టర్లకు, చర్చి పెద్దలకు, విశ్వాసులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

● ఆర్చ్ బిషప్ ఉడుమల బాలకు ఘన సన్మానం

విశాఖపట్నం ఆర్చ్ బిషప్‌గా నియమితులైన వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుమల బాలను ఛాన్స్‌లర్ ఫాదర్ కొమ్మారెడ్డి జోసెఫ్, సెక్రటరీ ఫాదర్ అనుకిరణ్, డయసీస్ కన్సల్టేటర్స్, ఫాతిమా చర్చి ప్రెసిడెంట్ బొక్కా దయాసాగర్‌తో పాటు కౌన్సిల్ సభ్యులు టిడి టామి, ప్రకాశ్‌రెడ్డి, కె. కిరణ్, సుధీర్, శౌరీలు, ప్రవీణ్‌రెడ్డి, ఫాదర్లు విజయపాల్, టి. జోసెఫ్, థామస్‌కిరణ్, సిస్టర్లు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉడుమల బాలను కౌన్సిల్ సభ్యులు తోడ్కొని బిషప్ హౌజ్‌కు సాగనంపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబురాలు జరిపారు.

● గూడూరు నుండి విశాఖ వరకు 'బాల' ప్రస్థానం

జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం గూడూరు గ్రామానికి చెందిన ఉడుమల బాల 1954 జూన్ 18న స్వర్గీయ జోసిరెడ్డి, జెత్రుతమ్మలకు జన్మించారు. 1979లో గురువుగా అభిషిక్తులై తొలిసారి డోర్నకల్ విచారణలో 1980 వరకు పనిచేశారు. 1984లో ఖమ్మం డయసీస్‌లోని రావినూతల విచారణ గురువుగా పనిచేశారు. 1984-1986 వరకు చెరువు మాదారం విచారణ గురువుగా పనిచేశారు. 1986-87 వరకు వరంగల్ డయసీస్ సెక్రటరీ, ట్రెజరర్‌గా పనిచేశారు. 1987-90 వరకు సెయింట్ జాన్ సెమినరీ ట్రెజరర్‌గా పనిచేశారు. 1990-94 వరకు ఇటలీ రోమ్‌లో విద్యాభ్యాసం చేశారు. 1994-2006 వరకు సెయింట్ జాన్స్ సెమినరీ రెక్టర్‌గా పనిచేశారు. 2006-2013 వరకు సిసిబిఐ డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా పనిచేశారు. మే 23న 2013 వరంగల్ బిషప్‌గా ఎంపికయ్యారు. నాటి నుండి 2025 వరకు వరంగల్ బిషప్‌గా కొనసాగారు. 2023 ఆగస్టు 17 నుండి ఖమ్మం డయసీస్ అపోస్తలిక్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమితులై బిషప్‌గా సగిలి ప్రకాశ్ ఎన్నికయ్యే వరకు కొనసాగారు.

మహిళా సంఘాల్లో నిధుల గోల్‌మాల్..!

● 36 సంఘాల్లో అవకతవకలు
● రూ.30 లక్షలు గల్లంతు
● ఆడిట్‌లో బహిర్గతం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం వడిచర్ల గ్రామంలో 36 మహిళా సంఘాల్లో రూ.30 లక్షలు గోల్‌మాలైనట్లు తెలుస్తుంది. ఆడిట్‌లో ఈ అవకతవకలు బహిర్గతమయ్యాయి. వడిచర్ల గ్రామంలో మొత్తం 59 మహిళా సంఘాలుండగా, 36-40 సంఘాల్లో అవకతవకలు జరిగినట్లు విశ్వసనీయంగా తెలిసింది. నెలరోజులుగా వడిచర్లలోని మహిళా సంఘాల రికార్డులకు సంబంధించి ఆడిటింగ్ కొనసాగుతుంది. నిధులు గల్లంతవడంతో డిఆర్‌డిఏ అధికారులు మహిళా సంఘాల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.

● ఆర్‌ఆర్ యాక్టుకు కలెక్టర్ ఆదేశం

వడిచర్ల గ్రామంలో రెండు వీవోల పరిధిలో సుమారు 36-40 స్వయం సహాయక సంఘాల్లో నిధుల గోల్‌మాల్ అయినట్లు తేలింది. విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు ఇద్దరిని బాధ్యులుగా తేల్చారు. ఇప్పటికే వీరికి నోటీసులను డిఆర్‌డిఏ అధికారులు అందజేశారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా దృష్టికి వెళ్లింది. దీంతో ఆయన వెంటనే నోటీసులు ఇచ్చి కాజేసిన నిధులను రికవరీ చేయాలని, లేనిపక్షంలో వారిపై ఆర్‌ఆర్ యాక్టు పెట్టి, క్రిమినల్ కేసు పెట్టాలని అధికారులను ఆదేశించారు.

● ఈనెల 15లోపు చెల్లించకపోతే ఆర్‌ఆర్ యాక్టు
వసంత, డీఆర్‌డీవో జనగామ

వడిచర్లలో రెండు వీవోల పరిధిలో అక్రమాలు జరిగాయి. రూ.30 లక్షల లెక్కలు తేలలేదు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. నోటీసులు ఇచ్చి కాజేసిన డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి, చెల్లించని పక్షంలో వారిపై ఆర్‌ఆర్ యాక్టు పెట్టి, క్రిమినల్ కేసు పెట్టాలని ఆదేశించారు. ఇప్పటికే వారిద్దరిని పిలిచి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 15లోపు కాజేసిన డబ్బులు చెల్లించకపోతే ఆర్‌ఆర్ యాక్టుతోపాటు, క్రిమినల్ కేసు నమోదు చేస్తాం.

చంద్రమౌళి మృతి పార్టీకి తీరని లోటు

● సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యురాలు రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ



సీపీఐ(ఎం) పార్టీ బలోపేతానికి కృషి చేసిన రాయరాకుల చంద్రమౌళి మృతి పార్టీకి తీరనిలోటని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల అన్నారు. శివనగర్ ఏసీరెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన సీపీఐ(ఎం) పార్టీ నాయకుడు రాయరాకుల చంద్రమౌళి గుండెపోటుతో మతి చెందగా శనివారం జరిగిన చంద్రమౌళి అంత్యక్రియలలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నళిగంటి రత్నమాల, స్థానిక కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రమౌళి గత 30సంవత్సరాలుగా బట్టలు ఇస్త్రీ చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తూనే కార్మిక వర్గ పార్టీ అయినా సీపీఐ(ఎం) పార్టీ బలోపేతానికి కషి చేశారని, సమస్యలపై ప్రశ్నిస్తూ, ప్రజలకు ఏ సమస్య వచ్చినా వారికి అండగా ఉంటూ వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. . అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన చంద్ర మౌళి మతితో కుటుంబం రోడ్డున పడిందని, ప్రభుత్వం స్పందించి ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. చంద్రమౌళి అంత్యక్రియలో పాల్గొన్న వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు దుర్గయ్య ఏసీ రెడ్డి నగర్ శాఖ కార్యదర్శి ఆవుల ఉదయ్ సభ్యులు పురేల్లి రాధమ్మ ఎండీ.జరీనా, రమేష్, నీలక్క, లక్ష్మక్క మాజీ సభ్యులు వాసు, అన్నపూర్ణ, కవిత, సీఐటీయూ నాయకురాలు అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

మైండ్ స్పార్క్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్ర వ్యాప్తంగా ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్ సంస్థ నిర్వహించిన అమేజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రాంలో భాగంగా పర్వతగిరి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈపోటీల్లో విజయం సాధించి, అమేజాన్ సంస్థ నుండి బహుమతులు అందుకున్నట్లు పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ పి.అపర్ణ శనివారం తెలిపారు. సమయం వృధా చేసే సామాజిక మాధ్యమాల స్థానంలో విద్యార్థులు మైండ్ స్పార్క్‌ను ఉపయోగిస్తూ, తమ జ్ఞానాన్ని పెంచుకుంటూ ముందుకు సాగారు. పాఠశాల స్థాయిలో ఎం.రిషికేశ్వరి అత్యధికంగా 137 గంటలు మైండ్ స్పార్క్ వినియోగించి మొదటి బహుమతి గెలుచుకుంది.ఎం.అనుశ్రీ 112 గంటలు వినియోగించి రెండవ స్థానం, ఎం.సహన, వి.సాత్విక, వి.కావేరి మూడో స్థానంలో నిలిచారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బందం అభినందించారు. ఈఅవకాశాన్ని అందించిన మైండ్ స్పార్క్ సంస్థకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పల్లెల్లో సోలార్ వెలుగులు



■ మహిళలకు ఆర్థిక స్వావలంభన ■ 150 ఎకరాలకు 51 ఎకరాల గుర్తింపు ■ తొలిదశలో 12 గ్రామాల్లో

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక స్వావలంభన సాధించడానికి సోలార్ యూనిట్‌లను మంజూరు చేయడం పట్ల మహిళా సంఘాల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాల్లో సోలార్ యూనిట్‌లను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇందులో భాగంగా హన్మకొండ జిల్లాలో 150 ఎకరాలకుగాను ఇప్పటికే 51 ఎకరాలను 12 గ్రామాల్లో గుర్తించారు. మార్చి మాసంలో పల్లెల్లో సోలార్ వెలుగులు వెలగనున్నాయి. 25 ఏండ్ల ఈసోలార్ యూనిట్‌ల జీవిత కాలానికి నెలకు రూ.లక్షను ఈఎంఐగా బ్యాంకులకు సంఘాలు చెల్లించాల్సి వుంటుంది. 15 ఏండ్లకు బ్యాంకుల రుణం తీరిపోనుంది. అనంతరం గ్రామ సంఘానికి సుమారుగా రూ.3.15 కోట్ల లాభం గ్రామ సంఘాలకు మిగిలే అవకాశమున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రతినెలా బ్యాంకులకు రుణాలకు సంబంధించిన కిస్తీ చెల్లించిన అనంతరం రూ.35 నుండి రూ.50 వేల ఆదాయం మిగులనుంది. ఒక్కో గ్రామ సంఘం ఒక్కో సోలార్ యూనిట్ నుండి 1 మెగావాట్ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈమేరకు గ్రామ సంఘాలకు లీజ్‌గా భూములను అప్పగించే కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టారు. ఒక్కో సోలార్ యూనిట్‌కు 4 ఎకరాలను కేటాయించారు.

25 ఏండ్లపాటు యూనిట్

సోలార్ యూనిట్లను 25 ఏండ్లపాటు నడిపించుకోవడానికి అవకాశముంది. ఒక్కో యూనిట్ విలువ రూ.2.90 కోట్లు. నాబార్డ్ అధికారులు ఈయూనిట్‌లకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడానికి సులభపద్దతిలో యూనిట్‌ను రెండుగా విభజించి రుణాలను మంజూరు చేయడానికి నిర్ణయించారు. తద్వారా ఒక్కో యూనిట్‌ను రెండుగా విభజించడం వల్ల రెండు గ్రామ సంఘాలు (వీవో)లకు యూనిట్లు దక్కనున్నాయి. ఈవిధంగా ఇందులో స్వయం సహాయక సంఘం రూ.14.50 లక్షలను (10 శాతం) వాటాను చెల్లించాలి. మిగతా రూ.1.30 కోట్లను (90 శాతం) నిధులను బ్యాంకులు రుణం రూపంలో ఇస్తుంది. ఈయూనిట్‌లు ఒక రోజుకు 4 వేల యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈవిద్యుత్‌ను ఎన్‌పీడీసీఎల్ యూనిట్‌కు రూ.3.10లను గ్రామ సంఘానికి చెల్లిస్తుంది. ఒక్కో స్వయం సహాయక సంఘంలో 22-30 మంది మహిళలు సభ్యులుగా వున్నారు. నాబార్డ్ స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. స్వయం సహాయక సంఘాలు, బ్యాంకులు, ఎన్‌పీడీసీఎల్‌ల మధ్య త్రైపాక్షిక ఒప్పందంతో ఈయూనిట్‌లను నడుపనున్నారు. బ్యాంకులు వడ్డీ లేని రుణాలను ఇవ్వడానికి యూనిట్‌ను రెండు భాగాలుగా విభజించి రుణాలను మంజూరు చేయడానికి రంగం సిద్ధం చేశాయి.

నెలకు రూ.35 నుండి రూ.50 లక్షల ఆదాయం

ఒక్కో సోలార్ యూనిట్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ యూనిట్‌కు రూ.3.10లకు విద్యుత్‌ను అమ్మడం వల్ల ప్రతి నెలా సంఘాలు రుణానికి సంబంధించిన కిస్తీ చెల్లించాక నెలకు రూ.35-రూ.50 లక్షల ఆదాయం సమకూరే అవకాశముందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఏదేమైనా గ్రామీణ మహిళలకు ఈపథకం ఆర్థికంగా బలాన్నిస్తుందని తరువాత ఒక్కో సోలార్ యూనిట్ నుండి గ్రామ సంఘాలు రూ.3.15 కోట్ల లాభాలు సంఘాలు ఆర్జించనున్నాయి.

తొలి దశలో 12 ప్రాంతాల్లో సోలార్ యూనిట్లు

భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, దామెర, ఆత్మకూరు, నడికూడ, వేలేర్, ధర్మసాగర్ మండలంలో ముప్పారం, ధర్మసాగర్ మండలాల్లో 12 ప్రాంతాల్లో సోలార్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి భూమిని సైతం అధికారులు గుర్తించారు. ఈ 12 ప్రాంతాల్లో 51 ఎకరాల భూమిని ఇప్పటికే అధికారులు గుర్తించారు. ఎల్కతుర్తి, ఆత్మకూరు మండలాల్లో మార్చి మాసంలో సోలార్ యూనిట్లను ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఇక్కడి సోలార్ యూనిట్లను రెండుగా విభజించి రుణాలు ఇవ్వడం ద్వారా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో 41 స్వయం సహాయక సంఘాలకు చెందిన 456 మంది మహిళలు, ఆత్మకూరు మండలంలో 78 స్వయం సహాయక సంఘాలకు చెందిన 866 మంది మహిళలు ఆర్థికంగా శక్తివంతులయ్యే అవకాశం కలుగనుంది.

ఎల్కతుర్తి, సూరారంలో..

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో 2 ఎకరాల్లో ఒక సోలార్ యూనిట్ పెట్టడానికి రంగం సిద్ధం చేశారు. ఇక్కడ వున్న భాగ్యలక్ష్మీ గ్రామ సంఘంలో 19 స్వయం సహాయక సంఘాలున్నాయి. ఇందులో 215 మంది మహిళా సభ్యులున్నారు. ఈయూనిట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా 215 మంది మహిళలు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఏర్పడింది. ఇదే సూరారం గ్రామంలో మరో 2 ఎకరాల్లో మరో 0.5 మెగావాట్ ఉత్పత్తికి మరో యూనిట్‌కు ఏర్పాట్లు చేశారు. ఈగ్రామంలో మొత్తం 4 ఎకరాలు ప్రభుత్వ భూమే. ఈ యూనిట్ సరస్వతి గ్రామ సంఘానికి మంజూరైంది. దీని పరిధిలో 22 స్వయం సహాయక సంఘాలు, 241 మంది సభ్యులున్నారు.

ఆత్మకూరులో..

హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోనూ 4 ఎకరాలను రెండు ప్రాంతాల్లో 2 ఎకరాల చొప్పున 0.5 మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంగా సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని ఎంపిక చేశారు. ఒకటేమో స్నేహ గ్రామ సంఘం కాగా ఇందులో 35 స్వయం సహాయక సంఘాలు, 395 సభ్యులున్నారు. మరొకటి యమున గ్రామ సంఘంలో 43 స్వయం సహాయక సంఘాలు, 471 మంది సభ్యులున్నారు. ఈ రెండు గ్రామాల్లో రెండు యూనిట్లను 4 యూనిట్లుగా విభజించి రుణాలను ఇవ్వడం ద్వారా మహిళలు ఆర్థిక శక్తిని అందిపుచ్చుకోనున్నారు.





బల్దియా వాహనాల మరమ్మతుల్లో జాప్యం..!

ముగ్గురు మెకానిక్‌ల తోనే మరమ్మత్తులు..
రోజుల తరబడి వెహికల్ షెడ్‌కే పరిమితం
నిర్లక్ష్యం వీడని సంబంధిత అధికారులు

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్రంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తరువాత రెండవ అతిపెద్ద నగరంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పేరు ఉన్నది. కానీ బల్దియా వాహనాలు తరచుగా మరమ్మతులకు రావడం వల్ల మెకానిక్‌లు తక్కువ సంఖ్యలో ఉండడంతో త్వరిత గతిన మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో ప్రతిరోజు 400 నుంచి 415 మె ట్రిక్ టన్నుల చెత్తను తరలించేందుకు బల్దియా వాహనాలు 507 వాహనాలు ఉన్నాయి. అందులో కాంపాక్టర్లు 13, డంపస్ ప్లేసెర్స్ 10, డోజర్స్ 2, హిటాచి మూడు, టిప్పర్స్ 8, స్వీపింగ్ మిషన్స్ 12, బాప్ కార్డ్ రెండు, ట్రాక్టర్స్ 80, బల్దియా స్వచ్ఛ ఆటోలు197, సక్షన్ మిచిన్ 1, మొబైల్ టాయిలెట్స్ రెండు, వైకుంఠ రథంలు 2, స్వచ్ ఆటో (డ్రైవర్ కం ఓనర్స్) 163, డంపర్ బిన్స్ 102, కాంప క్టర్ బిన్స్ 116 ఉండగా అందులో మరమ్మత్తుల కోసం ప్రతిరోజు వెహికల్ షెడ్‌లో 30 నుండి 40 వాహనాలు షెడ్‌కే పరిమితమవుతున్నాయి. వెహికల్ షెడ్‌లో ముగ్గురు మెకానిక్‌లు ఉండగా ఆరు నెలల క్రితం ఒక మెకాని క్ తీసుకున్నారు. కాని ప్రతి నెల వేతనం ఇవ్వకపోయేసరికి విధుల్లోకి రావడం లేదని సమాచారం. ముగ్గురు మెకానిక్‌లు, అదేవిధంగా ఇద్దరు టైర్ పంచర్ అతికేవాళ్ళ తో సరిపెట్టడంతో ఏదైనా మరమ్మత్తు కోసం వేహికిల్ షెడ్‌కు వాహ నాలు వస్తే జనరల్ చెకప్ చేసి పంపిస్తున్నారు. మేజర్ రిపేరింగ్ చేయకపోవడంతో నెలల తరబడి వెహికల్ షెడ్ లోనే ఉండడం గమనార్హం. సంబంధించిన అధికారులు వెహికల్ షెడ్ కు వచ్చిన వాహనాలు మరమ్మత్తులు చెపించడం లో ప్రత్యేక శ్రద్ధ చూపెడుతలేరని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అందువల్ల వెహికల్ షెడ్ కు వచ్చిన వాహనాలు మరమ్మత్తులలో జాప్యం అవుతుందని తెలుస్తుంది. ప్రతిరోజు బల్దియా పరిధిలో బాలసముద్రం డంపింగ్ యార్డ్, అదేవిధంగా పోతన నగర్ డం పింగ్ యార్డ్ కు 404 టీపీడీ చెత్త సేకరణ చేస్తున్నట్లు అధికారులు లెక్కలు చెబుతున్నాయి. అందులో శానిటరీ వేస్టేజ్ 6 టీపీడీ, హజార్డర్స్ వేస్టేజ్ 6, టీపీడీడ డ్రై వేస్ట్ 142, టీ పీడీ చెత్తను డంపింగ్ యార్డ్ లకు ఎట్టకేలకు చెత్తను తరలించాల్సి ఉంది కాని అలా జరగటం లేదు. బల్దియా వాహనాలు మరమ్మత్తులు చేయడంలో తీవ్రంగా జాప్యం కావడంతో సేకరించాల్సిన చెత్త పేరుక పోతున్నది. ఏదేమైనప్పటికీ మరమ్మత్తు షెడ్ మెకానిక్‌ల పోస్టులను భర్తీ చేయాలని వాదనలు విన్పిస్తు న్నాయి. ఏది ఏమైనప్పటికి సత్వరమే వాహనాలను మరమ్మత్తులు చేసి పంపిస్తే చెత్త సేకరణ చాలా మట్టుకు మెరుగవుతుంది. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకావాలని పలువురు చర్చించుకుంటున్నారు.

సమాచారం ఇవ్వమంటే అధికారుల్లో గుబులు

వెహికల్ షెడ్ లో డీఈ, ఏ ఈలకు ప్రత్యేకమైన గదులు ఏర్పాటు చేసినప్పటికీ సుమారుగా 11 గంటలైనా సంబంధించిన కొంత మంది సిబ్బంది వాహన షెడ్‌కు రావట్లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నవతెలంగాణ శుక్రవారం వెహికల్ షెడ్ ను పరిశీలించ డానికి వెళ్లి పరిశీలిస్తే అక్కడ సంబంధించిన డీఈ సరైన సమయానికి రావట్లేదని తెలుస్తోంది. సమాచారం నిమిత్తం ఏఈని అడిగితే సమాచారం ఇవ్వడానికి దాటవేసే ధోరణిలో ఉండడం పట్ల సంబంధించిన అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. వాహనాల మరమ్మత్తుల బిల్లులలో అనేక లోపాలు ఉన్నట్లు సమాచారం. అందువల్ల బల్దియాకు భారీ నష్టం వాటిల్లుతుందని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏదేమైనప్పటికీ బల్దియా మేయర్, కమిషనర్‌లు ప్రత్యేక దష్టి కేంద్రీకరించి వాహనాలను త్వరితగతిన మరమ్మత్తులు చేసి చెత్త సేకరణకు తోడ్పడేటట్లు చూడాలని పలువురు చర్చించుకుంటున్నారు.

మరమ్మతులు చేయడం భారంగా ఉంది

షెడ్ మెకానిక్

బల్దియా వాహనాల షెడ్‌లో మరమ్మతు కోసం వస్తున్న వాహనాలను జనరల్ చెకప్ చేసి పంపిస్తున్నాం. బిఎస్6 వాహనాలలో ఎలక్ట్రికల్ సమస్యలు తలెత్తితే వెంటనే షోరూమ్ లకు పంపిస్తున్నాం. బల్దియా వాహనాలకు మేజర్ సమస్యలు తలెత్తితే ఆటోనగర్ కి పంపిస్తున్నాం. ఇక్కడ ముగ్గురు మెకానిక్‌లు పనిచేస్తున్నాం. ఆరు నెలల కిందట ఒక మెకానిక్‌ను నియమించారు. కాని ప్రతి నెల వేతనం ఇవ్వకపోవడంతో విధుల్లోకి రావట్లేదు. ఇద్దరూ పంచర్ అతుకుటకు ఉన్నారు. మెకానిక్‌లు తక్కువగా ఉండడంతో మరమత్తులు చేయడం భారంగా ఉంది.

ఉన్న వాహనాలతో చెత్తను తరలిస్తున్నాం

డాక్టర్ బి.రాజారెడ్డి, బల్దియా సీఎంహెచ్‌ఓ

బల్దియాలో సుమారుగా రెండు లక్షల 55 వేల ఇండ్ల నుండి చెత్తను సేకరించుటకు 507 వాహనాలు ఉన్నాయి. ప్రతిరోజు సుమారుగా 30 నుండి 35 వెహికల్స్ మరమ్మత్తుల కోసం వెహికల్ షెడ్ కు వెళ్తాయి. కొన్నింటిని జనరల్ చెకప్ చేసి పంపిస్తున్నారు. మరికొన్ని వెహికల్ షెడ్‌లోనే ఉండడంతో చెత్త సేకరణ చేయడంలో కొంతమేరకు ఇబ్బంది కలుగుతుంది.



విద్యార్థినులలో స్ఫూర్తి నింపేలా కార్యక్రమం

● డీఆర్‌డీవో కౌసల్యాదేవి

నవతెలంగాణ-ఖానాపురం

విద్యార్థినిలు అన్ని రంగాలలో నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు గాను స్ఫూర్తి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టినట్లు డీఆర్‌డీవో కౌసల్యా దేవి తెలిపారు. ఈసందర్భంగా వారు మండలంలోని 14 పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం పై అవగాహన సదస్సును శనివారం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా బాలికలలో అనేక రంగాలలో నైపుణ్యాలు సాధించే దిశగా పలు అంశాలను చేర్చినట్లు వారు తెలిపారు. బాలికలు విద్యతోపాటు సజనాత్మకత, ఆలోచన నైపుణ్యాలను పెంపొందిం చుకోవాలన్నారు. విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకునేందుకు ఉపాధ్యాయులు తగిన ప్రోత్సాహం అందించాలని సూచించారు. సమస్యల పరిష్కార దిశగా కొత్త ఆలోచనలు చేపట్టాలని, తద్వారా విద్యార్థినులలో నైపుణ్యాలు పెంపొందుతాయని సూచించారు. రానున్న తరాలలో బాలికల అభివద్ధే లక్ష్యంగా వారి పురోగతికి బాటలు వేసే రీతిలో స్ఫూర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి మేనక, ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, ఏపీఎం సుధాకర్, సీసీ నరసయ్య లతోపాటు తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దొంతికి రుణపడి ఉంటాం

● జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్..

నవతెలంగాణ - చెన్నారావుపేట

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి రుణపడి ఉంటామని జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లాయిగూడెం మాధవనగర్ కాలనీలో సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇది గమనించిన స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పందించి సీసీ రోడ్లు త్వరలోనే నిర్మాణం చేపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం మాధవనగర్ కాలనీ కాంగ్రెస్ నాయకులు దొంతి మాధవరెడ్డిని శాలువాతో సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్యదర్శి మంచాల సదయ్య. గడికొప్పుల సాంబయ్య. మాసాని ప్రసంగి. కాలేపాక కుమారస్వామి, గాదె శ్రీనివాస్, ఎల్లస్వామి, రూపిక సుమన్, వెంకన్న, సదువాల రవీందర్, మంచాల అమరేష్. జల్లే బాలకష్ణ. సౌరపు సాంబరాజు. పుటికల అఖిల్, మంచాల హరీష్ , టేకుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పెంబర్తిలో కుక్కల స్వైర విహారం

- భయాందోళనలో ప్రజలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెంబర్తి గ్రామంలో కుక్కల దాడిలో శుక్రవారం చిర్ర అండమ్మ అనే వృద్ధ మహిళ తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైంది. గతంలో కూడా కుక్కల దాడిలో పలువురు వ్యక్తులు గాయపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇలా వరుసగా జరుగుతున్న సంఘటనలను చూసి ప్రజలు తీవ్రమైన భయాందోళనలకు గురవుతున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు, గ్రామపంచాయతీ అధికారులు సమస్యపై వెంటనే స్పందించి, శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

క్రీడలతో విద్యార్థుల్లో సత్ప్రవర్తన : ఎస్ఐ



నవతెలంగాణ-హసన్‌పర్తి

క్రీడలతోనే సత్ప్రవర్తన సాధ్యమని ఎస్ఐ రవి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో క్రీడాపోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో ప్రయాణించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. ప్రస్తుతం యువత చెడువ్యసనాలకు బానిసలై తమ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలను సత్ప్రవర్తన కలిగిన యువకులుగా తీర్చిదిద్దేందుకు గురువులతో సమన్వయం చేసుకునే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం క్రీడోత్సవాల ఎక్స్‌వాలంటరీ మండ రాజేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, ప్రధానోపాధ్యాయులు సుమాదేవి, విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు పార్థసారథి, వాసుదేవరావు, యువత పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత శిబిరానికి యాకూబ్ ఎంపిక



నవతెలంగాణ-సుబేదారి

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీకాం తతీయ సంవత్సరం చదువుతున్న షేక్ యాకూబ్ కేరళలోని తిరువనంతపురంలో ఈనెల 15 నుండి 21వరకు నిర్వహిస్తున్నటువంటి జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికకావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యాకూబ్‌ను కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం జ్ఞాపికతో సన్మానించారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులందరూ వివిధ రంగాలలో అత్యున్నత ప్రతిభ కనబరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ సుంకరి శ్రీదేవి, జె.చందులాల్, డాక్టర్ డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేత్ర, అవయవ శరీర దాతల సంఘం సన్మానం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మడికొండకు చెందిన నిగ్గుల సాంబయ్య జనవరి 29న మృతిచెందగా ఆయన నేత్రాలను కుమారులు శ్రీనివాస్, సతీష్ సురేందర్‌లు దానం చేశారు. ఈ సందర్భంగా శనివారం తెలంగాణ నేత్ర అవయవ శరీరదాతల సంఘం వరంగల్ వారి ఆధ్వర్యంలో శనివారం సాంబయ్య కుమారులను శాలువాతో సన్మానించి అభినందన పత్రం అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మరణించిన వారి రెండు కళ్లు నేడు ప్రపంచాన్ని చూస్తున్నాయని చెప్పారు. వారు నేత్రదానం చేయడం వల్ల ఇద్దరు అంధులకు కంటిచూపును అందించిన వారవుతారన్నారు.

డీబీఎఫ్ 65వ డివిజన్ అధ్యక్షుడిగా కిరణ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండలంలోని 65వ డివిజన్ డిబిఎఫ్ అధ్యక్షుడిగా ఇసంపల్లి కిరణ్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఇసంపల్లి కిరణ్ బాబాసాహెబ్‌అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, భారత రాజ్యాంగ పరిరక్షణకు పనిచేస్తూ మహనీయుల ఆలోచనలను గ్రామ గ్రామాన తీసుకవెళుతున్నందున కిరణ్ ను అధ్యక్షులుగా నియమించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, పాల్సన్‌రాజ్, ఎంకే.సుందర్,రాజు, ప్రశాంత్, సంతోష్, కృష్ణలు కిరణ్‌ను అభినందించారు.

ప్రభుత్వ బాలుర పాఠశాలకు డెస్క్ బహుకరణ



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కు చైత్రశ్రీ ఫౌండేషన్ కెనడ వారు శనివారం డబుల్ డెస్క్ బెంచీలను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనం వెంకటేశ్వరరావు చైత్రశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మార్గం రమకు అభినందనలు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ తరుపున ప్రాతినిధ్యం వహించిన భాగ్యలక్ష్మి, సంధ్యారమేష్ దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అమ్మఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వేట సామాగ్రి స్వాధీనం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలో ఇటీవల వేట ప్రయత్నాలు చేసిన వేటగాళ్ల నుండి వేట సామాగ్రీ స్వాధీనం చేసుకొని శనివారం హనుమకొండ జిల్లా అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ మెసయ్యకు ఉడుతలను, పక్షులను వేటాడే వేట సామాగ్రి వలలను, స్పాంజీలను అందజేసినట్లు ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ హనుమకొండ జిల్లా సభ్యులు మారెపల్లి సునిల్ తెలిపారు.

ఈ సందర్భంగా రేంజర్ మైసయ్య మాట్లాడుతూ రెండవసారి మళ్లీ వేటగాళ్లు వేట సామాగ్రీతో పట్టుపడితే వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం కేసులు నమోదు చేసి జైలు పంపుతామని హెచ్చరించారు.

మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-నడికూడ

ఆరుగాలం శ్రమించి లక్షల్లో పెట్టుబడి పెట్టి మిర్చిని పండిస్తున్న రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని తెలంగాణ రైతురక్షణ సమితి (టిఆర్ఆర్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కిషన్‌రావు అన్నారు. శనివారం ఆయన టిఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ తో కలిసి నడికూడ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మిర్చి పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం కిషన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్‌ను వెంటనే రంగంలోకి దించి, మిర్చి కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మిర్చి ధర దయనీయ స్థితికిపడిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అను సరిస్తున్న విధివిధానాలే కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్‌రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి టింకురాల రాజు, మొకిడి రాజయ్య, సురావు శంకర్‌రావు, మోకిడి రాజ కుమార్, టేకురాల దేవరావు, నాగుర్ల రాజీవ్, కర్ణాకర్ బొంపెల్లి శంకర్ రావు, పలువురు రైతులు పాల్గొన్నారు.



విజయవంతంగా ముగిసిన సంస్కృతి-25 వేడుకలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ కిట్స్‌కళాశాలలో రెండురోజులపాటు సాగిన సాంస్కృతికకార్నివాల్ 'సంస్కృతి-25' వైభవోత్సవ వేడుక విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా మా సంస్థలో విభిన్న సాంస్కృతిక, వినూత్న సాంప్రదాయ కార్యక్రమాలు జరిగాయన్నారు. ఈ రెండు రోజుల పాటు దాండియా, స్ట్రీట్ ఆర్ట్ ఫెయిర్, లైవ్ ఫోటోగ్రఫీ కాంటెస్ట్, గెస్సింగ్ గేమ్, ట్రెడిషనల్ బీట్స్, ట్రెజర్ హంట్, సెల్ఫీ కాంటెస్ట్, హుక్ స్టెప్ ఛాలెంజ్, ఫోటో బూత్ డోమ్, డంబ్ చరేడ్స్, అంతాక్షరి, ఫేస్ పెయింటింగ్ డబ్‌స్మాష్, విద్యార్థుల ప్రదర్శనలు, డిజె షోలు యువకులను ఉర్రూ తలూగించాయి. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎం. శ్రీలత,ప్రొఫెసర్ యం. నర్సింహారావు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, ఫిఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, పి.రక్షిత్, హెచ్.శ్రీగౌరీ జాహ్నవి, యమ్.సాకేత్, కిరిల్ ప్రవర్ష, ఆసిఫ్ అబూబకర్, నయన, మరియం యాస్మీన్, సుఫియాన్, వనలక్ష్మి అనిరుధ్ , రియాన్, శశి, రాహుల్, రిషిత్, స్నేహ, స్నేహాంకిత, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.

బీసీ కులగనన, ఎస్సీ వర్గీకరణను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూరు

బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణను ప్రజల్లో విస్తతంగా తీసుకెళ్తూనే, విపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలం కేంద్రంలోని జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మకూరు, దామెర మండలాల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డిలు హాజరై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీలదశాబ్దాల పోరాటం బీసీ కులగణన, మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించిందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా జనాభా ప్రాతిపదికన బీసీవర్గాలకు రాజకీయ ప్రాతినిథ్యం కల్పించే దిశగా సీఎం నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకం అన్నారు. రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహిస్తే కేసీఆర్, ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నేతలు కొందరు వివరాలు ఇవ్వలేదని మండిపడ్డారు. వీరంతా ఎందుకు సర్వేలో వివరాలు నమోదు చేయలేదో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

దశాబ్దాలుగా బీసీలలో రాజకీయ చైతన్యం ఉన్నా రాజకీయ ప్రాతినిధ్యం అవకాశం లేక చాలా మంది బీసీలు నాయకులుగా ఎదగలేక పోయారు అని సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం ఒకబృహత్ సంకల్పంతో కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచింది తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుంది అని,తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ, కులసర్వే పేరుతో కుల గణన కార్యక్రమం పగడ్బందీగా నిర్వహించిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత దేశంలోనే తొలుత ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. తీర్పు వెలువడిన ఆరు నెలల్లోనే తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించింది, కమిషన్ సమర్పించిన నివేదికకు ఆమోదం తెలిపిందన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఎస్సీవర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకమని, దామాషా ప్రకారం సమన్యాయం, సామాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందేవిధంగా ఏబీసీడీ వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. అర్హులైన ప్రతీపేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లి, స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశ పెట్టి తీర్మానం చేయటం కాంగ్రెస్ మార్కు విజయమన్నారు. ఈ సందర్భంగా వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి, విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. తెలంగాణ ప్రభు త్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, ఏకసభ్య కమిషన్ ఎస్సీల్లోని 59 ఉపకులాలను 3 గ్రూపులుగా విభజించి 1:9:5 నిష్పత్తిలో రిజర్వేషన్లను అమలు చేస్తుందన్నారు.

ఈ సమావేశంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పీఎం సునంద సుధాకర్‌రెడ్డి, మాజీఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కేర్ల రాధిక రాజు, మాజీ వైస్ఎంపీపీ ముద్దం సాంబయ్య, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, అధికార ప్రతినిధి ఎంఎ.గఫూర్, పెద్దాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ అంబటి రాజా స్వామి ,వర్కింగ్ ప్రెసిడెంట్లు పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, మండల యువత అధ్యక్షులు తనుగుల సందీప్, మత్స్యశాఖ చైర్మన్ గుండె బోయిన బిక్షపతి, స్థానిక మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల నాయకులు జయపాల్ రెడ్డి, అలువాల రవి, గుండె బోయిన శ్యామ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్శిటీలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి

- ఘర్షణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి
- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ: విద్యతో విరజిల్లే కాకతీయ యూనివర్సిటీలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలనీ, విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలను మెదిలేలా అవగాహన కల్పించాలని, ఘర్షణలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ డీవైఎఫ్ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, కేయూ రీసెర్చ్‌స్కాలర్ విద్యార్థి సంఘ నాయకుడు బోస్క నాగరాజు, యూనివర్సిటీ విసీ ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందజేశారు. యూనివర్సిటీ ప్రతిష్ఠకు ఇబ్బంది కలిగించే విధంగా సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణ పై విచారణ జరిపించాలని, ఘర్షణకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేయూలో ఇలాంటి వాటికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల మధ్య స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించే విధంగా కృషి చేయాలని, యూనివర్సిటీలో విద్యార్థుల మధ్య అంతరాల పెంచే విధంగా ఉండకూడదని, అలాంటి వాటికి వ్యతిరేకంగా విద్యార్థులను చైతన్యవంతం పరచాలని విజ్ఞప్తి చేశారు.



యూనివర్సిటీ నుంచి నాన్ బోర్డర్ విద్యార్థులను ఖాళీ చేయించాలని, బయటి విద్యార్థులకు అనుమతి ఇవ్వకూడదని, విద్యార్థినిల హాస్టల్ వద్ద టైం పాటించే విధంగా చర్యలు చేపట్టాలని, కొంతమంది నాన్ బోర్డర్స్ హాస్టల్లో తిష్ట వేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, తెలియజేశారు. యూనివర్సిటీలో ఘర్షణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ప్రవర్ధన్, కే.ధర్మతేజ, గణేష్, రోనాల్డ్ దేవ్, వినోద్ లు పాల్గొన్నారు.

ఈనెల 10న ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

- చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ లింగయ్య



నవతెలంగాణ-ఐనవోలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులు వ్యవసాయ కార్మికుల వృత్తిదారులు, కార్మికరంగానికి సామాజిక సంఘాలను నిధులు కేటాయించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈనెల 10న నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్' ఇందిరా పార్కు ముందు జరిగే ధర్నాను అన్ని ప్రజాసంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మడికే నాగరాజు హనుమాన్ టెంపుల్ దగ్గర జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన లింగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతులు, చేతివృత్తుదారులు, కార్మిక రంగానికి, తెలంగాణ అభివృద్ధి, కాజీపేట రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి, ప్రజల ఉపాధి కోసం పరిశ్రమల ఏర్పాటుకు నిధులు కేటాయించకుండా బడా బాబులకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ కేటాయించారన్నారు. దీనికి నిరసనగా ఈనెల 10న ఇందిరా పార్కు దగ్గర ధర్నా జరుగుతుందని ఈ ధర్నాకు ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు కే.నారాయణరెడ్డి, దీకొండ ఉప్పలయ్య, గుండె కారి బాబురావు, గుండెకారి మహేందర్, కెవిపిఎస్ మండల కార్యదర్శి గబ్బెట రామ్‌కుమార్, జీఎంపీఎస్ మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్నరాజు, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ మండల నాయకులు గుండెకారి చిన్న మహేందర్, జి.రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి బడ్జెట్‌లో 20శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు టి. లింగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణలో విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విద్యాపరిరక్షణ కమిటీ హనుమకొండ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత 10 సంవత్సరాలుగా గత ప్రభుత్వం విద్యారంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేసిన ఫలితంగా విద్యారంగం సంక్షోభంలోకి కోరుకుపోయిందని,ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యారంగానికి కనీసం15శాతం నిధులు కేటాయిస్తామని గత ఎన్నికల సమయంలో ప్రకటించడం జరిగిందన్నారు. కానీ అందుకు భిన్నంగా గత సంవత్సరం విద్యారంగానికి కేవలం 7.3 శాతం మాత్రమే నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ నిధులతో విద్యారంగం ఏ మాత్రం బాగుచేయడానికి అవకాశం లేదన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాలు విద్యారంగానికి కేటాయిస్తున్న సగటు 14.7 శాతం ఉండగా మన రాష్ట్రం అందులో కనీసం సగంగా నైనా కేటాయించలేద న్నారు.ప్రదర్శన అనంతరం హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి మెమోరాండం సమర్పించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.లింగారెడ్డి,అధ్యాపక జ్వాల ప్రధాన సంపాదకులు డాక్టర్ ఎం.గంగాధర్, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.రమేష్, హనుమకొండ విద్యాపరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు మెట్టు రవీందర్, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు బి.నర్సింహారావు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాస్,టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శిజి.సత్యనారాయణ, కార్యదర్శి, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఏ.సంజీవరెడ్డి, జి.ఉప్పలయ్య, జిల్లా కార్యదర్శి భాస్కర్ రెడ్డి, టిపిటిఎఫ్ నాయకులు బి.సారయ్య, వివిధ మండలాల నాయకులు యం. రాజకుమార్ మహేందర్‌రెడ్డి, ఏ.శ్రీనివాస్, రవి,సమ్మి రెడ్డి, రమేష్, చంద్రగిరి, లక్ష్మయ్య, రాజేందర్, అబ్దుల్ సత్తార్, రాజేంద్రమ్, సదయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.

ఢిల్లీ ప్రజల తీర్పు గుణపాఠం కావాలి

నవతెలంగాణ-పరకాల

అబద్ధపు హామీలతో ప్రజల్ని మభ్యపెట్టి మోసగించిన కాంగ్రెస్ ఢిల్లీ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పరకాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క చిరంజీవి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయకుండా గత ప్రభుత్వాలు అమలు చేసిన కనీస సంక్షేమం కూడా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నతీరు ఢిల్లీ వరకు పాకిందన్నారు. ఇప్పటికైనా ప్ర జా సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు.

పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని 5 జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ లో విద్యార్థులు ఆకలితో ఉండకుండా ప్రభుత్వ ఆదేశాలమేరకు అల్పాహారం అందిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి మొగిలిచర్ల చంద్రమౌళి, కాంప్లెక్స్‌హెచ్ఎం గౌరిశెట్టి రాజన్న, శ్రీదేవి పర్యవేక్షణలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జయసాగర్, విజయసాగర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం చొరవతో విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్బంగా రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని సమయాన్ని వృథా చేయకుండా బాగా చదివి అత్యుత్తమ మార్కులతో విజయం సాధించాలని దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 1 తేదీ నుండి మార్చ్ 20 వరకు నిర్వహించాలనే డీఈఓ వాసంతి ఆదేశించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సిఆర్‌పి మొగిలిచర్లశ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొని వ్యక్తి యువకుడి మృతి

నవతెలంగాణ-నయీంనగర్

ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న సంఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన నగరంలోని తిరుమల బార్ సమీపంలో చోటు చేసుకుంది. సుబేదారి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హంటర్‌రోడ్డుకు చెందిన బొబ్బిలి రితికేష్‌రెడ్డి (25) అనే యువకుడు తన పల్సర్ ద్విచక్ర వాహనంపై శుక్రవారంరాత్రి 12 గంటల సమయంలో తిరుమల బార్ సమీపంలోని గ్రామీణ వికాస్ బ్యాంకు ఎదురుగా రోడ్డుపై ఉన్న మట్టికుప్పను తప్పించబోయి డివైడర్ ఢీకొట్టడంతో బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ధర్మారెడ్డి



నవతెలంగాణ-నడికూడ

పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్‌హాల్‌లో జరుగుతున్న నడికుడ గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు ఊర నిర్మల-రవీందర్‌రావు దంపతుల కుమార్తె అంజలి-కార్తీక్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతులు. ఈ కార్యక్రమంలో చల్లా వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, మాజీ ఎంపీపీ అనసూర్య రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ లింగమూర్తి, బీఆర్ఎస్‌నాయకులు నాగిరెడ్డి, జైపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియంను కలిసిన నాయకులు



నవతెలంగాణ-నక్కలగుట్ట

ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదింప చేసేందుకు కృషిచేసిన స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఎమ్మార్పీఎస్ నాయకులు జూపాక రాజుమాదిగ శనివారం హనుమకొండ కనకదుర్గకాలనీలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగలహక్కుల కోసం 30 ఏళ్ల నుండి కొట్లాడి సాధించుకున్న రిజర్వేషన్లు సుప్రీంకో ర్టు తీర్పుతో ఎస్సీవర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణను కడియం శ్రీహరి బలపరిచినందుకు మర్యాద పూర్వకంగా కలిసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చుక్క ప్రశాంత్ మాదిగ, మంద శ్రీనివాస్, జూపాక వేణు, వస్కుల రాకేష్ మాదిగ పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- డాక్టర్ మౌనికచంద్రమోహన్



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామ వాస్తవ్యులు గుండె వైద్య నిపుణులు డాక్టర్ చంద్రమోహన్ కార్డియాలజిస్ట్, డాక్టర్ మౌనిక ఫిజియాలజీ దంపతులు కౌకొండ గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ వివిధ విభాగాల వైద్య బందం హైదరాబాద్, డిఎంహెచ్ఓ -హనుమకొండ జిల్లా, పిహెచ్సి రాయపర్తి వారి సహకారంతో కౌకొండ గ్రామజిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నేడు ఆదివారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత మెగావైద్య శిబిరం కౌకొండ గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంపు నిర్వహణ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న డాక్టర్ చంద్రమోహన్ డాక్టర్ మౌనిక దంపతులకు కౌకొండ గ్రామ ప్రజలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంకు హైదరాబాద్ నుండి గుండె వైద్యనిపుణులు, క్యాన్సర్ వైద్య నిపుణులు, స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు, కీళ్లు, ఎముకల సంబంధిత వైద్య నిపుణులు, కంటి, పళ్ళ సంబంధిత వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్ మొదలగు సుదీర్ఘ అనుభవం ఉన్న హైదరాబాద్ డాక్టర్స్‌తో వైద్య పరీక్షలు నిర్వహించబడును. కౌకొండ ప్రజలు, వారి బంధువులు, చుట్టు పక్కల ఉన్న గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

3

నవతెలంగాణ

జయశంకర్ ములుగు - భూపాలపల్లి

ఆదివారం ఫిబ్రవరి 9, 2024

అశాంఘిక శక్తులను ఉపేక్షించొద్దు : ఏఎస్పీ

నవతెలంగాణ-వాజేడు



అటవీ జంతువుల వేట కోసం కరెంటు తీగలు ఏర్పాటు చేసే వారిని, గుడుంబా, కోడిపందాలు, పేకాటరాయుళ్లను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు పడేలా చూడాలని ఏటూరునాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ, వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్‌లు అధికారులకు ఆదేశించారు. వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ శనివారం సందర్శించి, పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్‌లో పాటిస్తున్న 5-ఎస్ ఇంప్లిమెంటేషన్ కొనసాగించాలని సూచించారు. మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని ఆదేశించారు.

సింగరేణి అధికారుల సమస్యల పరిష్కరించాలని జీఎంకి వినతి

నవతెలంగాణ-కోల్ బెల్ట్



సింగరేణిలో పని చేస్తున్న అధికారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భూపాలపల్లి ఏరియా సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటరామరెడ్డి ఆధ్వర్యంలో శని వారం ఎస్ ఓ టు జీఎం కవీంద్రకు వినతి పత్రం అందించారు. వినతిపత్రంలో 2022-23 సంవత్సరానికి రావాల్సిన పర్ఫామెన్స్ రిలేటెడ్ పే (పిఆర్‌పి)ని వెంటనే చెల్లించాలని, కోల్ ఇండియాలో జూన్ 2024లోనే చెల్లించా రని, అధికారుల ప్రమోషన్ పాలసీల గురించి సానుకూల స్పందన రావాలని, నవంబర్ 25,2024 న యాజమాన్యం, అధికారుల సంఘంతో జరిగిన సమావేశంలో యాజమాన్యం దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియాలోని అన్ని గనుల, జీఎం ఆఫీస్ అధికారులు పాల్గొన్నారు.

నేడు మహాకుంభాభిషేకం



ఉదయం 10.42గంటలకు ప్రత్యేక పూజలు
రెండోరోజూ కొనసాగిన మహాకుంభాభిషేకం పూజలు
-భారీగా రానున్న భక్తులు..ఏర్పాట్లు చేసిన అధికారులు
హాజరు కానున్న ముగ్గురు మంత్రులు



నవతెలంగాణ-కాళేశ్వరం

శ్రీకాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారి ఆలయంలో రెండో రోజు శనివారం మహాకుంభభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో రుత్వికుల వేద పండితున మంత్రోచ్చారణల నడుమ ఆలయం మారు మోగింది. నాలుగు దశాబ్దాల తరువాత కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దివ్యక్షేత్రంలో కుంభాభిషేక మహోత్సవం జరుగుతోంది. రెండో రోజు ఆలయంలో వేద పండితులు రెండో రోజు శనివారం ప్రాతఃసూక్త మంత్ర పఠనం, ప్రాతఃకాల పూజలు, చండీ పారాయణం, సహస్ర ఘటాభిషేకం, చండీహోమం,, ప్రదోషకాల పూజలు, హారతి, మంత్ర పుష్పం, చతుర్వేద సేవలు నిర్వహించారు. దేవాదాయ శాఖ నిర్వహిస్తున్న ఈ మహత్కార్యంలో తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన రుత్వికులు భాగస్వాములు అవుతుండగా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో కాళేశ్వరానికి చేరుకుంటున్నారు.

నేడు ముఖ్య ఘట్టం

మూడ్రోజుల పాటు జరుగుతున్న మహా కుంభాభిషేకం ఉత్సవాల్లో ఆదివారం ముఖ్యమైన ఘట్టం. నేడు ఉదయం 10.42గంటలకు మహా కుంభా భిషేకం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. తునిత పోవన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతిస్వామి నేతృత్వంలో మహాకుంభాభిషేకం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం సాయంత్రంతో మూడ్రోజుల మహోత్సవ ముగింపు కార్య క్రమం జరగనుంది. ముగింపు రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చే అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. అత్యంత అరుదుగా జరిగే మహా కుంభాభిషేక ఘట్టం తిలకించేందుకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించామని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు.

శోభాయమానంగా...





42ఏళ్ల తరువాత జరుగుతున్న శంత చండీ మహారుద్ర సహిత ఘట్టా భిషేక, కుంభాభిషేక మహో త్సవ వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు జిల్లా యంత్రాంగం సకల సౌకర్యాలను ఏర్పాటు చేసింది. కేవలం శివరాత్రి పుష్కరాల సమయంలో మాత్రమే కళకళలాడే కాళేశ్వరం కుంభాభిషేకంతో భక్తుల కోలాహలంతో శోభాయమానంగా మారిపోయింది.

నేడు మహాకుంభాభిషేకానికి హాజరు కానున్న ముగ్గురు మంత్రులు..?

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారి ఆలయంలో జరుగుతున్న మహాకుంభభిషేకం పూజలు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పోన్నం ప్రభకర్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశికృష్ణ రానున్నట్లు సామచారం. దీంతో అధికారలు, పోలీసులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

క్రీడా రంగానికి ప్రోత్సాహం అందిస్తాం

యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య

నవతెలంగాణ-గోవిందరావుపేట



క్రీడా రంగానికి ప్రభుత్వంలో తగిన ప్రోత్సాహం అందిస్తామని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దుంపెల్లిగూడెం రహదారి పక్కన మెరిట్ స్కూల్ గ్రౌండ్‌లో అరుణోదయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి మాస్టర్స్ ఇన్విటేషన్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధనసరి సూర్య పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత క్రీడలను మరిచి చరవాణిలో మునిగి తేలుతున్నారు అని, అందులో బాల్ బ్యాడ్మింటన్ అంతరించిపోతున్న క్రీడ అని, నేటి తరం యువతకు బాల్ బ్యాడ్మింటన్ క్రీడ గురించి కూడా తెలియదని కానీ, అరుణోదయ యూత్ వారు 45 యేండ్ల పైబడిన వారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో టోర్నమెంట్ పెట్టడం, టోర్నమెంట్ విజయవంతం చేయడం అసాధారణం అని, అయిన ఎంతగానో శ్రమించి నేడు టోర్నమెంట్ విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు.యువత కూడా క్రీడల్లో పాల్గొని, క్రీడా రంగంలో రాణించాలని, తాను అండగా ఉంటానని, యువత క్రీడలకు తగిన ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కొత్తపల్లి ప్రసాద్‌రావుకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, గోవిందరావుపేట మండల అరుణోదయ యూత్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తునికాకు సేకరణ టెండర్లు పిలవాలి

- టీఏజీఎస్ జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి

నవతెలంగాణ-తాడ్వాయి



తునికాకు సేకరణకు టెండర్లు పిలవాలని టీఏజీఎస్ జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ ప్రతిఏటా డిసెంబర్, జనవరి నుంచే సేకరణ ప్రక్రియకు సంబంధించిన పనులను అటవీశాఖ మొదలు పెట్టేదని, ఈ ఏడాది మాత్రం అ ప్రక్రియ నత్తనడకను తలపిస్తున్నదన్నారు. టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేసి గిరిజన, గిరిజనేతర పేదలకు ఉపాధి కల్పించాలన్నారు. కొమ్మకొట్టుడు (ప్రూనింగ్) ప్రక్రియను మొదలు పెట్టలేదు. టెండర్లను ప్రూనింగ్ ప్రక్రియలను సకాలంలోచే పట్టకుంటే లక్షలాది మంది పేదల ఉపాధికి గండి పడే అవకాశముందని మండిపడ్డారు. తునికాకు సేకరణ పనుల జాప్యంతో దీనిపై ఆధారపడిన ఆదివాసీలు, గిరిజనులు, గిరిజనేతరులు ఆందోళనలో ఉన్నారని ఆయన తెలిపారు. ఫిబ్రవరి మొదటివారం నడుస్తున్నప్పటికీ, నేటికీ తునికాకు టెండర్లు పూర్తికాలేదు. లక్షలాదిమంది ప్రజల ఉపాధి దెబ్బతినే టట్లున్నది. ఈపాటికే ప్రూసింగ్ పనులు చేపట్టాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో, తునికాకు దొరికే ప్రాంతాల్లో, కార్మికుల ఉపాధి కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టెండర్లు నిర్వహించకపోతే, అటవీ శాఖ (ఫారెస్ట్ డిపార్ట్మెంట్) నేరుగా తునికాకు కొనుగోలు చేయాలని అన్నారు. ఈ రెండిటిలో ఏదో ఒకటి సత్వరమే నిర్ణయం తీసుకొని పది రోజుల్లో ప్రూనింగ్ పనులు ప్రారంభించాలని కోరారు.

కంటైనర్ ఆస్పత్రి సిబ్బందికి జీతాలు చెల్లించాలి

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం
జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి
బంధాల ఏజెన్సీలో విస్తృత పర్యటన

నవతెలంగాణ-తాడ్వాయి



దట్టమైన అడవి ప్రాంతంలోని బంధాల ఏజెన్సీలో ఏర్పాటు చేసిన కంటైనర్ హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి ఇప్పటి వరకు జీతాలు ఇవ్వలేదని, వాటిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(టిఏజిఎస్) ములుగు జిల్లా అధ్యక్షులు దిగ్గి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బంధాల, లింగాల ఏజెన్సీ ప్రాంతంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా పోచపూర్‌లోని కంటైనర్ హాస్పిటల్‌ను సందర్శించారు. కంటైనర్ హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం జూలై 14, 2024న పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఏజెన్సీలోని ఆదివాసులకు ఉత్తమ వైద్య సేవలు అందించడానికి కంటైనర్ హాస్పిటల్‌ను ప్రారంభించారని, కానీ అప్పటినుండి ఇప్పటి వరకు దాదాపు ఏడు నెలల నుండి అందులో పని చేస్తున్న వైద్య సిబ్బందికి ఇప్పటివరకు జీతాలు ఇవ్వకుండా, తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. 40 కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవిలోని ఏజెన్సీలో కంటైనర్ హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఇప్పటివరకు జీతాలు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి పోఛాపూర్‌లోని కంటైనర్ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి జీతాలు ఇవ్వాలని, లేదంటే తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం ఉదతం చేస్తామని వారు డిమాండ్ చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే హవా

బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న

నవతెలంగాణ-గోవిందరావుపేట



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ హవా కొనసాగుతుందని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న అన్నారు. శనివారం మండలంలోని దుంపలగూడెం గ్రామంలో జంపన్న బంధువులు భూక్య సునీత వెంకటస్వామి కుమార్తె వివాహానికి హాజరైన సందర్భంగా కార్యకర్తలతో మాట్లాడారు. ఆత్మస్థైర్యంతో కార్యకర్తలు నాయకులు ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతే మన ప్రధాన అస్త్రంగా మలుచుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ పరంపర కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మరియు పిఎసిఎస్ డైరెక్టర్ సూదిరెడ్డి స్వప్న లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లకావత్ నర్సింహా నాయక్,రుద్రబోయిన మల్లేష్‌గౌడ్, మండల ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ మోహన్, అజ్మీరా సురేష్ మండల సీనియర్ నాయకులు, అజ్మీరా భీక్కు మండల నాయకులు, పోరిక స్వామి గ్రామకమిటి ప్రధాన కార్యదర్శి, వాంకుడోత్ రాజు సేవాలాల్ సేనా మండల అధ్యక్షులు, విక్రమ్ యాదవ్, కిట్టు, ములుగు రాజన్న పాల్గొన్నారు.



పిట్టల చైత్రపటేల్‌కు మంత్రి సీతక్క ఆశీర్వాదం

చిన్నారి మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం జాకారం గ్రామానికి చెందిన నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ పత్రిక విలేకర్ పిట్టల మధుసూదన్ కుమారుడి పిట్టల సాయితేజ--మధుప్రియ కూతురు చైత్ర పటేల్ మొదటి జన్మదిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, టీపీసీసీ సభ్యులు మల్లాడి రామ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్‌రెడ్డి ,గ్రామ కమిటీ అధ్యక్షుడు లాల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



అధికారిపై చర్యలకు కలెక్టర్‌కు వినతి

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించేలా జర్నలిస్టును బెదిరింపుల గురి చేస్తున్న భూపాలపల్లి తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి జర్నలిస్టుల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మకు వినతిపత్రం అందజేశారు. భూపాలపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కులం, నివాసం, ఆదాయం సర్టిఫికెట్ల జారీ చేయడంలో ఆలస్యం కావడం, మీసేవ కేంద్రాల నిర్వహన సరిగా లేకపోవడంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఓ జర్నలిస్ట్ కథనం ప్రచురించగా ఆ సమస్యను పరిష్కరించాల్సిన అధికారి కథనం రాసిన జర్నలిస్టును కార్యాలయానికి పిలిచి బెదిరింపులకు గురిచేయడం జరిగిందని కలెక్టర్‌కు వివరించారు. జర్నలిస్టుల వినతి పట్ల కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎస్‌యూజేఐ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,టి.యు.డబ్ల్యూ జే టెంజు అధ్యక్షులు కొంకుల సాంబయ్య, బండారి రాజు, పల్నాటి రాజు, కనుకుల దేవేందర్, కార్యూరి సతీష్, సంగెం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎన్‌డీఆర్‌ఎఫ్ అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని మెట్లపల్లి పాఠశాలలో శనివారం ఎన్‌డీఆర్‌ఎఫ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని మెట్లపల్లి జెడ్పిఎస్ఎస్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్సిసి క్యాడెట్‌కి నిర్వహించిన ఎన్డిఆర్ఎఫ్ మాక్ ఎక్సర్సైజ్, ఫ్యామెక్స్ కమ్ కమ్యూనిటీ అవేర్నెస్ కార్య క్రమాన్ని పదో బెటాలియన్, ఎన్‌డిఆర్ఎఫ్ కమాండర్ సుశాంత్‌కుమార్ బేరాలు, టీమ్ సభ్యులు పాల్గొని విద్యార్థులకు, ఎన్సిసి క్యాడెట్‌ల కి విపత్తు సమయాలలో ఎలా ప్రవర్తించాలో, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను ఎలా కాపాడాలో, సిపిఆర్ చేసి ప్రాణాలు ఎలా కాపాడాలో, గ్యాస్ మంటలను ఎలా ఆర్పాలో విదార్థులకు వివరించారు. భూకంపాలు, ప్రకృతి వైపరిత్యాలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు చేయాల్సిన తక్షణ కర్తవ్యాలు, ప్రథమ చికిత్స సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి సిహెచ్ రఘు, మెట్లపల్లి పాఠశాల ప్రిన్సిపాల్, ఎన్సిసి మాస్టర్ జి రాజయ్య, పాఠశాల సిబ్బంది, ఎన్సిసి విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి నియమాక ఉత్తర్వులు జారీ చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి నియామక ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో గ్రామ పంచాయతీ, మండల, జిల్లా ప్రజా పరిషత్తు ఎన్నికలు నిర్వహణకు సిబ్బంది నియామకం, శిక్షణా కార్యక్రమాలు నిర్వహణ తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతీరాజ్, మాస్టర్ ట్రైనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. జిల్లాలో గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా సాగేందుకు అవసరమైన సిబ్బంది నియామకం చేపట్టి, వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి శిక్షణ అత్యంత కీలకమని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను సమగ్రంగా అర్థం చేసుకుని, సక్రమంగా విధులు నిర్వహించడానికి శిక్షణ కార్యక్రమాలు అత్యంత ముఖ్య మని తెలిపారు.ఎన్నికల విధులకు అవసరమైన సిబ్బందిని సకాలంలో నియమించి, వారికి విధుల నిర్వహణ ప్రక్రియపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను వివరించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు భూపాలపల్లి, కాటారం డివిజన్లు వారిగా షెడ్యూల్ తయారు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని, అపుడే ఎన్నికలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, భూపాలపల్లి ఆర్డీఓ రవి, అన్ని మండలాల ఎంపీడీఓలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే

కాంగ్రెస్‌ను గద్దె దించే వరకూ పోరాడుతాం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్
పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించాలి

నవతెలంగాణ-ములుగు



విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే కాంగ్రెస్‌ను గద్దె దించే వరకూ పోరాడుతామని, వెంటనే పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం రవి తేజ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదని, పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం కోసం, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, జిల్లాలో కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా అప్ గ్రేడ్ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందనీ, విద్యార్థులను బోర్డు,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామనీ, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి తోకల రవి మాట్లాడుతూ ఈ నెల 10,11 తేదీలోగా జిల్లా మహసభలు జరుగుతున్నాయని, వాటిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు. భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవి తేజ బలేష్ లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సింగరేణి అభివృద్ధికి దశలవారీగా పోరాటాలు

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



సింగరేణి అభివృద్ధికి దశలవారీగా పోరాటాలు చేస్తామని ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ వెల్లడించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.30వేల కోట్లు బకాయి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో 33వేల బకాయి పెరిగిందని, సింగరేణిలో గతం కంటే రాజకీయ జోక్యం ఎక్కువైందని ఆరోపించారు. సింగరేణిలో కార్మిక సమస్యలపై యాజమాన్యం జవాబుదారి తనంగా పని చేయడం లేదన్నారు. స్ట్రక్చర్ మీటింగ్లో నిర్ణయాలు అలవెన్స్‌లు, క్యాడర్ స్కీం, మారుపేర్లు, డిస్మిస్లు స్ట్రక్చర్ మీటింగ్‌లో జరిగిన ఫలాలను చిన్న చిన్న సమస్యలు అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.కోడ్ ఆఫ్ డిస్పేన్ పేరుతో అనేక స్కీములను వాయిదా వేస్తున్నారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే రెట్టింపు పైరవీలు జరుగుతున్నాయని ఆరోపించారు. నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయకపోవడమే కాకుండా ప్రైవేటు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి ఉత్పత్తి ఉత్పాదకాలను అప్పజెప్పి సింగరేణిని నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. సింగరేణికి నూతన గనులు రాకుంటే భవిష్యత్తు లేదని, సింగరేణి అభివృద్ధి కోసం కొత్త బావుల ఏర్పాటు కోసం కార్మిక సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యంపై ఒత్తిడి తేవడానికి ఏఐటీయూసీ దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. భవిష్యత్తులో సింగరేణి అభివృద్ధి కోసం చేసే ప్రయత్నంలో ఇతర సంఘాలు కూడా కలిసి రావాలని, ఒక ఏఐటీయూసీని బాధ్యులుగా చేసి ఇతర సంఘాలు ఆరోపించడం సరైనది కాదని, సింగరేణి అభివృద్ధిలో తమతో పాటు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ చందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురుజపెల్లి సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌నాయక్ పాల్గొన్నారు.

జంతు వేటగాళ్ల బైండోవర్

నవతెలంగాణ-వాజేడు

జంతువుల వేట కోసం కరెంటు ఉచ్చులు పెడుతున్న ఐదుగురు వ్యక్తులను, అదుపులోకి తీసుకోని వాజేడు మండల తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు వాజేడు ఎస్సై ఎస్ రాజ్‌కుమార్ తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాల ప్రజల పంట రక్షణ కోసం లేదా పందులు వేట కోసం విద్యుత్ తీగలు (కరెంటు ఉచ్చులు) అమర్చడం వలన మనుషులు ప్రాణాలు కోల్పోయిన, త్రీవ గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయని,ఎవ్వరూ విద్యుత్ తీగలు (కరెంటు ఉచ్చులు)పెట్టొద్దని హెచ్చరించారు.

కీచక ఉపాధ్యాయునికి దేహశుద్ధి

నవతెలంగాణ-జనగామ

విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థులను ప్రయోజకులు చేయవలసిన ఉపాధ్యాయులే వక్రబుద్ధితో ప్రవర్తిస్తున్నారు. విద్యను బోధించవలసిన ఈ ప్రబుద్ధుడు విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో తెలుసుకున్న తల్లిదండ్రులు దేహశుద్ధి చేసినట్లు తెలుస్తుంది. జనగామ పట్టణంలో కార్పొరేట్ విద్యాసంస్థగా పేరు చెప్పుకునే ఒకపాఠశాలలో డీన్‌గా పనిచేసే దుర్మార్గుడు అదే పాఠశాలలో చదువుకునే విద్యార్థినిపట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు తెలుస్తుంది. ఈ విషయాన్ని సదరు విద్యార్థిని తమ తల్లిదండ్రులకు చెప్పడంతో పాఠశాలలోనే సదరు దుర్మార్గునికి తల్లిదండ్రులు దేహశుద్ధి చేసినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు డీన్‌గా చెప్పుకునే ఉపాధ్యాయుని పోలీస్‌స్టేషన్‌లో విచారిస్తున్నట్లు సమాచారం.

కక్ష సాధింపుతో ప్రభుత్వ అరెస్టులు



నవతెలంగాణ-జనగామ

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యలతో పాలన సాగిస్తుందని మాజీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యలు మండిపడ్డారు. అరెస్టుకాబడి జైల్లో ఉన్న స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ కుమార్‌ను ములకత్ ద్వారా శనివారం జనగామ జైల్లో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అరెస్టులు చేసి జైల్లో పెడితే టిఆర్ఎస్ శ్రేణులు భయపడేది లేదన్నారు. ఇచ్చినహామీలను అమలు చేయడం మరిచి అక్రమ అరెస్టు చేయించడం సరికాదన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాఆదరణ కోల్పోయిందన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. వీరితో జనగామ, స్టేషనఘన్‌పూర్ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భారీ బందోబస్తు

- పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని హరిహరుల శైవ క్షేత్రంలో జరిగే శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు భారీ పోలీసు బందోబస్తు నిర్వహిస్తామని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్‌కుమార్‌తో కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. త్రాగునీటి సమస్యతో పాటు స్నాన ఘట్టాల వద్ద మహిళలకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులు పార్కింగ్ ప్రదేశాల వద్ద వాహనాలను పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ట్రైన్ ఎస్సై జిల్లా రాజేందర్, హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుళ్లు రాజకుమార్, యాకయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చిటుకుల అశోక్



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం లోని వడ్డిచర్ల గ్రామానికి చెందిన చిటుకుల అశోక్ మండలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చిటుకుల అశోక్ ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కొత్తకొండ ప్రణయ్ చరణ్ ని, కోశాధికారిగా బాల నరసయ్య, గౌరవ అధ్యక్షులుగా మంగ చంద్రయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీని జిల్లా కెమిస్ట్రీ, డ్రగ్గిస్ట్ అధ్యక్షులు మెరుగు దేవరాజు, కార్యదర్శి యాంసని కృష్ణ, కోశాధికారి దోర్నాల వెంకన్న నియామక పత్రాలు అందజేశారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని కూనూరు గ్రామంలోఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామమూర్తి తెలిపారు. విద్య క్యాలెండర్లో భాగంగా పాఠశాలల్లో వివిధ కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు. పిల్లలకు విద్యార్థి దశ నుండి వ్యవస్థ పట్ల బాధ్యత,అవగాహన కల్పించుట కొరకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాలలో ఒక పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా విద్యార్థులు ముస్తాబై ఎంతోబాధ్యతగా విధులు నిర్వహించారు. హెడ్మాస్టర్‌గా స్రవంతి, డిఈఓగా కేజియా విధులు నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విద్యార్థి ఉపాధ్యాయులు వారి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లత, సబ్జెక్టులో బాగా బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

కార్మికుల హక్కుల గర్జన కడపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలో కూనూర్ గ్రామంలో అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం తెలంగాణ కార్మిక సమైక్య ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కలకోటి భాస్కర్ ఆధ్వర్యంలో చలో ఇందిరాపార్క్ కార్మికుల హక్కుల గర్జన కడపత్రం రిలీజ్ చేయడం జరిగింది. మాట్లాడుతూ కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎర్ర గణేష్ ,స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఇన్చార్జి పి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు డీసీపీకి ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ



సద్గురు సంత్‌సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలకు అతిథులుగా హాజరుకావాలని కోరుతూ జనగామ నియోజకవర్గం సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు.జిల్లా కేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 15న నిర్వహించనున్న లంబాడి బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను గురించి నిర్వాహకులు డిసీపీకి వివరించారు. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని డీసీపీని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్, వైస్‌చైర్మన్ అజ్మీర స్వామినాయక్, కార్యదర్శి వాంకుడోత్ అనిత, దారవత్ శంకర్ నాయక్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు భూక్యా చందునాయక్, లాకావత్ నరేష్, కొర్ర రాజేందర్, సురేష్ నాయక్, తేజావత్ గణేష్ నాయక్, భూక్య వాసునాయక్, బాణోత్ రవి నాయక్, బాణోత్ జితేందర్ నాయక్, రమావత్ మీట్యా నాయక్, గూగులోత్ లచ్చి రామ్, బానోత్ ధర్మ బిక్షం,యాదగిరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సిబ్బందికి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు



నవతెలంగాణ-జనగామ

జిల్లా కేంద్రంలోని ఎంసిహెచ్ హాస్పిటల్, మెడికల్ కాలేజ్, హాస్టల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్, వర్కర్స్‌కు పెండింగ్‌వేతనాలు తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. శనివారం ఎంసిహెచ్ హాస్పిటల్ ఆవరణలో ఏంసిహెచ్ హాస్పిటల్, మెడికల్ కాలేజ్, హాస్టల్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు ఉద్యోగ కార్మికులను రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. నాలుగు నెలల నుండి వేతనాలు పెండింగ్ ఉండడం వలన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గుర్తింపుకార్డులు ఇవ్వాలన్నారు. ఈనెల 15వ తేదీలోపు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని తెలిపారు.

ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు రాందయా కర్, నాయకులు అజయ్, రఘు, స్వామి, సునీత, కవిత, గోపాల కష్ణ, సంపత్, కరుణాకర్, భారతి, పద్మ, రూతు, భారతి, బంగారం, అంజలి, సుమలత, స్వప్న, రజిత, బాలరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు : డీఈవో రమేష్



నవతెలంగాణ-పాలకుర్తి

విద్యార్థుల్లో దాగివున్న సజనాత్మకను వెలికి తీయడంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని జిల్లావిద్యాశాఖఅధికారి రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో ఎంఈవో పోతుగంటి నర్సయ్య ఆధ్వర్యంలో వజ్రోత్సవ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా, పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా జరుపుకున్నారు. జిల్లా అకాడమీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములుతో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక పాఠశాలల నుండి 425 మంది విద్యార్థిని, విద్యార్థులు వజ్రోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభను కనబరచడం అభినందనీయమన్నారు.సజనాత్మక నిలయాలుగా ప్రభుత్వ పాఠశాలలు తయారయ్యాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎందులోనూ వెనుకడుగు వేయరని, మెరుగుపడితే సాధించలేనిది ఏదీ లేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రకాల కార్యక్రమాలలో ముందుండి ప్రతిభను కనబరుస్తూ మంచి ఫలితాలను సాధిస్తారని, జనగామ జిల్లాకే ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తున్నారని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలతో పాటు కత్య మేళాలు, ప్రజ్ఞోత్సవ కార్యక్రమం వత్తిపర విద్యాబోధన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు ప్రత్యేకమైన ఆకర్షణతో పాటు స్వీయ అనుభవాన్ని పొందిన గుర్తులతో విద్యను పొందుతారని తెలిపారు. మండల స్థాయి కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నందుకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో పాటలపోటీలు, గ్రూప్‌డాన్సులు, మ్యాథమెటిక్స్ క్విజ్,స్కిట్, స్టోరీ టెల్లింగ్, రీడింగ్, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తతీయ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు వీరమల్ల బాబయ్య, తండా మల్లయ్య, ఇమ్మడి అశోక్, శేషగిరిరావు, దేవగిరి సూర్య ప్రకాష్, బైకానీ వెంకటయ్య, వడ్లకొండ శ్రీనివాస్, వెంకటనరసయ్య, పాలకుర్తి, గూడూరు ప్రధానోపాధ్యాయులు పాయం శోభారాణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

- డ్రగ్స్, మద్యం మత్తులో యువత
- దీర్ఘకాలిక వ్యాధులతో మృత్యువాత
- మాజీ సైనిక వైద్యాధికారి డాక్టర్ కల్నన్ బిక్షపతి



నవతెలంగాణ-పాలకుర్తి

దేశ భవిష్యత్తు నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించాల్సిన యువత డ్రగ్స్‌కు, మద్యానికి బానిసై జీవితాలను అర్ధాంతరంగా తమకు తామే ముగించుకుంటున్నారని మాజీ సైనిక వైద్యాధికారి, జనగామ ఏరియా ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కల్నన్ మాచర్ల బిక్షపతి ఆవేదన చెందారు. శనివారం పాలకుర్తిలో గల ఓం సార్ ఆసుపత్రిలో డాక్టర్ కల్యాన్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు, మద్యానికిబానిసకావడంతో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. ఆర్థికంగా నష్టపోవడంతో పాటు సామాజిక విలువలను యువత కోల్పోతుందని తెలిపారు. కుటుంబాలు వీధిన పడుతున్నాయని, తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యానికి బానిసైన యువతకు కాళ్లవాపులు రావడం, కడుపులో నీరు ఉండడం, కాలేయం ఉబ్బడం, పస్యలతో ఇబ్బందిలు పడటం, నోటి నుండి రక్తం కారడం, మానసిక జబ్బులతో యువత మృత్యువాత పడుతుందని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులతో కోమా లోకి వెళ్ళిపోయి తుదిశ్వాస వదులుతున్నారన్నారు. డ్రగ్స్ కు, మద్యానికి బానిసైన యువతకు కాలేయం చెడిపోవడంతో కాలేయ మార్పిడికి 40 లక్షలు అవుతుందని తెలిపారు. ఆల్కహాలతో కాలేయ మార్పిడి కొత్త కాలేయం ఏర్పాటు చేయడం వైద్యుల సమాజానికే బాధగా ఉందని ఆవేదన చెందారు. డ్రగ్స్, ఆల్కహాలు సేవించడం వల్ల 30 నుండి 45 ఏళ్ల మధ్య యువత దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారని వివరించారు.

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నెలకు 25 నుండి 50మంది యువత దీర్ఘకాలిక వ్యాధులు, కాలేయం క్షీణించే కొత్తకేసులు నమోదయితున్నాయని తెలిపారు. కాలేయం క్షీణించి భారత దేశంలో బాధపడే వారిలో డ్రగ్స్, మద్యంసేవించి బాధపడేవారు 38 శాతం యువత ఉన్నారని వివరించారు. దేశానికే ఆదర్శంగా ఉండాల్సిన యువత మద్యం మత్తుకు బానిస కావడం ఆందోళనకు గురి చేస్తుందని అన్నారు. కాలేయ వ్యాధులతో బాధపడే యువతకు వృద్ధులు, కుటుంబ సభ్యులు సేవ చేసే పరిస్థితులు ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలువడటంతో యువత మద్యానికి బానిస కాక తప్పడం లేదన్నారు. ప్రభుత్వాలు వెంటనే నివారణ చర్యలు చేపట్టి సమాజంలో యువతను ప్రోత్సహించి సన్మార్గంలో నడిచే విధంగా ప్రణాళికను సిద్ధంచేయాలన్నారు. విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు మద్యం షాపుల్లో పూర్తిస్థాయిలో మద్యాన్ని విక్రయించకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. నిపుణులకమిటీని ఏర్పాటు చేసి ఆధార్ అనుసంధానంతో లిక్కర్‌బాటిల్ ఇచ్చేందుకు దష్టి పెట్టాలన్నారు. నిపుణులతో కమిటీలు వేసి యువతను కాపాడుకునేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

స్థానిక సంస్థల సమరానికి కాంగ్రెస్ శ్రేణుల సన్నద్ధం

అనుయాయులతో ఆశావాహుల ప్రత్యేక సమావేశాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మరో కొన్ని రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తాను చూపించేందుకు అధికార పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికల కంటే ముందే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు కదులుతుందన్న వార్తల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో సందడి మొదలైంది. దాదాపు దశాబ్ద కాలానికి పైగా స్థానిక సంస్థల్లో, పంచాయితీల్లో కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం తక్కువనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడంతో స్థానికంగా మెజార్టీ స్థానాలు ఆ పార్టీ ఖాతాలో చేరిపోయాయి. దీంతో అభివద్ధి సంక్షేమ పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక కూడా గ్రామాల్లో ఏకపక్షంగా సాగిందని చెప్పాలి. ఇప్పటి వరకు హస్తం పార్టీ నాయకుల, కార్యకర్తల ప్రమేయం లేకుండానే లబ్ధిదారుల ఎంపిక కొనసాగింది. ద్వితీయ శ్రేణి నాయకులతోపాటు గ్రామస్థాయి, మండల స్థాయి నాయకులు కూడా తమకు అన్ని రకాలుగా కలిసి వచ్చే స్థానాలను ఎంపిక చేసుకుని తన అనుయాయులతో ఇప్పటికే ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గెలుపుకోసం అవసరమైన వనరులను సమకూర్చుకుంటున్నారు. ఈసారి ఎలాగైనా మెజార్టీ స్థానికసంస్థలను కైవసం చేసుకుని సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నారు. పార్టీల గుర్తులపై ఎన్నికలు జరుగుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ, అభివృద్ధి పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక విషయంలో కూడా ఆశావాహులు ప్రత్యేకచొరవ తీసుకుంటున్నారు. పంచాయితీ ఎన్నికల కంటే ముందే ఎంపీటీసీ, జెడ్పీటీసీల ఎన్నికలు నిర్వహిస్తారనే వార్తల నేపథ్యంలో తమకు అనువైన స్థానాలను ఎంపిక చేసుకోవడంలో నాయకులు నిమగ్నమయ్యారు. మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుడిగా పోటీ చేయాలనుకునే వ్యక్తి ఆ మండలంలో ఉన్న ఎంపీటీసీ స్థానాల నుండి ఎక్కడి నుండైనా పోటీ చేసి గెలిచే అవకాశం ఉంది.

జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడిగా పోటీ చేయాలనుకునే నాయకుడు ఆ జిల్లాలోని ఏదో ఒక జెడ్పిటీసి స్థానం నుండి పోటీ చేసి గెలువొచ్చు. తాను నివాసం ఉంటున్న ప్రాంతంలో రిజర్వేషన్ కలిసి రాకపోతే తనకు అనుకూలమైన రిజర్వేషన్ కలిసి వచ్చిన స్థానానికి వలస వెళ్లే అవకాశం ఉంది. రఘునాథపల్లి మండలానికి చెందిన గుడి వంశీధర్ రెడ్డి గతంలో అక్కడ రిజర్వేషన్ కలిసి రాకపోవడంతో లింగాలగణపురం జడ్పిటిసిగా ఎన్నికైన విషయం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అధికార పార్టీ ద్వితీయ శ్రేణి, జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు తమకు కలిసి వచ్చే స్థానాలను ఎంపిక చేసుకుని ఆయా ప్రాంతాల్లో కాస్త పలుకుబడి కలిగిన పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు జరుపుతున్నారు. విందుసమావేశాలు కూడా కొనసాగిస్తున్నారు. అదే సమయంలో నియోజకవర్గ, జిల్లాస్థాయినాయకుల కనుసన్నల్లో పడేందుకు తంటాలుపడుతున్నారు. ఎలాగైనా టికెట్‌ను దక్కించుకునేందుకు సకల శక్తులను ఒడ్డుతున్నారు.

జనగామలో....

జిల్లా కేంద్రం, నియోజకవర్గ కేంద్రమైన జనగామ మండలంలో స్థానిక సంస్థల్లో పోటీ చేసే ఆశావాహుల సంఖ్య భారీగానే ఉంది. పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ఇందులో ఉన్నారు. పార్టీ అవకాశం కల్పిస్తే, ప్రజలు ఆశీర్వదిస్తే మళ్లీ ప్రజాసేవ చేసేందుకు సిద్ధమంటూ పలువురు తాజా మాజీలు నేతల ముందు క్యూ కడుతున్నారు. ఆ ముఖ్యంగా గతంలో ఓబుల్ కేశవాపురం సర్పంచిగా, ఓబుల్ కేశవాపురం - పెద్దరాంచర్ల ఎంపిటిసిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర ఈసారి కూడా ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నారు. వీలు చిక్కితే ఆమె భర్త బడికె కష్ణ స్వామిని కూడా రంగంలో దింపేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి జెడ్పిటిసిగా కానీ ఎంపీటీసీగా కానీ పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఇక తాజా మాజీ యశ్వంతపూర్-చీటాకోడూర్ ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్ కూడా స్థానిక రణరంగంలో తన అదష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నాడు.

పెంబర్తి గ్రామంలో ఆశావాహుల సంఖ్య అంతకంతకు పెరిగిపోతోంది. సిద్ధంకి గ్రామంమాజీ సర్పంచ్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎన్నికల రణంలో దిగేందుకు సిద్ధంగా ఉన్నారు. చౌడారంలో మాజీ ఎంపీటీసీ దూడల సిద్దయ్య గౌడ్ ఇదే దారిలో ఉన్నారు. ఎర్రగొల్లపహాడ్ మాజీ సర్పంచ్ బైరగోని చంద్రం గౌడ్ తనను ఆశీర్వదించి అవకాశం కల్పించాలని అధిష్టానం కోరుతున్నారు. వెంకిర్యాలలో మాజీ సర్పంచ్ కాల్నే ఉప్పలయ్య, పెదరాంచర్లలో యువనాయకుడు ఏళ్ల సంతోష్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అదష్టాన్ని పరీక్షించి పరీక్షించుకునేందుకు సిద్ధపడుతున్నారు.

బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ

- హస్తం గూటికి జెడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యులు
- అదేబాటలో ఎర్రబెల్లి ప్రధాన అనుచరులు
- అయోమయంలో బీఆర్ఎస్ శ్రేణులు
- కండువాకప్పి స్వాగతించిన కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

2023 అసెంబ్లీ ఎన్నికలతో పాటు 2024 పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుంది. బిఆర్ఎస్ పార్టీని వీడిన మాజీ, తాజా మాజీ ప్రజా పతినిధులు, గ్రామస్థాయి ముఖ్య నాయకులు హస్తం గూటికి చేరారు. దీంతో బిఆర్ఎస్ పార్టీకి గ్రామస్థాయిలో కోలుకోలేని దెబ్బ తగులుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రధాన అనుచరుడు, జిల్లా పరిషత్ తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు, పాలకుర్తి గ్రామానికి చెందిన ఎండి మదర్ శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరారు. మదర్ ను సాధారణంగా ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి స్వాగతం పలికారు. మదర్ బాటలోనే నియోజకవర్గంలోని ఎర్రబెల్లి ప్రధాన అనుచరులు, తాజా మాజీ ప్రజా పతినిధులు హస్తం గూటికి చేరేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం.

పాలకుర్తి నియోజకవర్గం లోని రాయపర్తి మండలానికి చెందిన బిల్లా సుధీర్‌రెడ్డి మాజీ మత్రి ఎర్రబెల్లి పై తిరుగుబాటు జెండా ఎగురవేసి, విమర్శలు చేయడం సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతుంది. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ ముఖ్య నేతలు కారు దిగి హస్తం గూటికి చేరడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లోఆందోళన మొదలైందని తెలిసింది.పాలకుర్తి మండలంలోని ఒకరిద్దరు ముఖ్య మాజీ ప్రజాప్రతినిధులు హస్తము గూటికి చేరేందుకు మంతనాలను ముమ్మరంచేసినట్టు విశ్వాసనీయ సమాచారం. బిఆర్ఎస్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఝాన్సీరెడ్డి మొదటినుండి పట్టుదలతో ఉండటం మదర్‌చేరిక ఇందుకు నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా మదర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అనుకూలంగా ప్రజా పాలనను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ లాంటి జటిల సమస్యల పరిష్కారం చేసిన కాంగ్రెస్ పార్టీకి మైనార్టీల పక్షాన యిఔతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా, పేదలకు వైద్యం పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో జనరజక పాలన అందిస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సాధ్యమన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు దోహదం

- మండల విద్యాశాఖ అధికారి నర్సయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు విద్యతో పాటు భవిష్యత్తులో ఎంతగానో దోహదపడుతుందని మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పీఎంశ్రీ పథకంలో భాగంగా అటల్ టింకరింగ్ ప్రయోగశాలను హెచ్ఎం పాయం శోభారాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరయ్య మాట్లాడుతూ కలలు కనండి వాటిని సకారం చేసుకోవడంకోసం నిరంతరం కృషిచేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం పట్ల ఎగ్జిబిట్లను పాఠశాల విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు, ల్యాబ్‌ఇన్చార్జి చిలగాని అశోక్‌కుమార్ ప్రదర్శనలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. విద్యార్థులతోఅటల్ టింకరింగ్ ఎగ్జిబిట్లను తయారు చేయించి ప్రదర్శించడం పట్ల అభినందించారు. భావి భారత పౌరులు రాబోయేకాలంలో సాంకేతికను ఉనికిపుచ్చుకోవడం కోసం,నిత్య జీవితాన్ని సుఖమయం చేసుకుంటూ స్వయంఉద్యోగులుగా వెలుగొందడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరమని, వీటివల్ల విద్యార్థులలో శాస్త్రీయ భావం పెంపొంది స్వయంఉద్యోగితను ఏర్పాటు చేసుకోవడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్ అవకాశంగా ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గూడూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, పాలకుర్తి ఉపాధ్యాయులుమాలతి, ఓరుగంటి రమేష్, గుగులోతు బలరాంనాయక్, బైకానీ వెంకటయ్య, రవి,తమ్మి మధురామకృష్ణ, మెహర్‌ని షా బేగం, అన్నావజ్జుల నరసింహమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని కుందారం గ్రామ సమీపంలో శనివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని దేవరుప్పుల మండలం లోని అప్పిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ప్రైవేటు ఎలక్ట్రికల్ బాచుపల్లి కోటయ్య(44) అక్కడికక్కడే దుర్మరణం చెందినట్లు ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

నవతెలంగాణ-రాయపర్తి



ప్రమాదవశత్తు విద్యుత్ వైర్లకు తగిలి ఓ కాడెద్దు మృతి చెందిన సంఘటన రాయపర్తి మండలం గట్టికల్ గ్రామశివారు కొత్త తండాలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గట్టికల్ కొత్తతండాకు చెందిన బానోతు రవి రోజువారి మాదిరిగా తనరెండు దుక్కిటెద్దులను ఇంటి ఆవరణంలో పశువుల పాకలో ఉంచారు. కాగా ప్రమాదవశాత్తు కాడెద్దు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. తన వ్యవసాయ జీవనాధారమైన సుమారు 75 వేల విలువైన దుక్కిటెద్దు మృతి చెందడంతో బాధితుడు రవి బోరున విలపించారు. బాధితుడు నిరుపేద గిరిజన రైతు బానోతు రవిని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
5
ఆదివారం | ఫిబ్రవరి 09, 2025 | www.navatelangana.com

బీసీ సంక్షేమ వసతి గృహాల్లో నూతన మోనూ అమలు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంక్షేమ వసతి గృహాల్లో నూతన మెనూ అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామికి వినతిపత్రం అందజేశారు.. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు సింహాద్రి, జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త, జిల్లా నాయకులు రాకేష్ పవన్ వీరేందర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా జ్యోతి బసు, మధులు ఎన్నిక



నవతెలంగాణ-మహబూబాబాద్

ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా గంధసిరి జ్యోతి బసు, పట్ల మధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు ప్రకటించారు. ఈసందర్భంగా శుక్రవారం జరిగిన మహబూబాబాద్ జిల్లా నాలుగో మహాసభలలో జిల్లా కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు ఎన్నుకున్నట్లు తెలియజేశారు.. గత కొన్ని సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో ఉండి ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని బలోపేతం చేసినందుకుగాను అధ్యక్ష కార్యదర్శులు వారిని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా నియామకమైన గంధసిరి జ్యోతి బసు, పట్ల మధులు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర నాయకత్వానికి, మహబూబాబాద్ జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.. రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని మహబూబాబాద్ జిల్లాలో బలోపేతం చేస్తామని తెలియజేశారు.

విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు..



- సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గిరిజన బాలికల, బాలుర సంక్షేమ వసతి గృహాలను, కస్తూరిబా గాంధీ పాఠశాలలను కలెక్టర్ అద్వైత్‌కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. మొదటగా చంద్రుగూడెంలోని బాలికల గిరిజన వసతి గృహాన్ని పరిశీలించారు.మెనూ వివరాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనా ఆహారాన్ని నాణ్యతను పరిశీలించారు. పక్కాగా మెనూను పాటిస్తూ నాణ్యమైన రుచికరమైన ఆహారం వెంట వెంటనే అందించాలని సంబంధిత హాస్టల్ వార్డెన్‌లకు ఆదేశాలు జారీ చేశారు. నిల్వచేసిన ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో పిల్లలకు వడ్డించ కూడదని తెలిపారు. పిల్లలకు విద్య బోధనలు షెడ్యూల్ ప్రకారం సిలబస్ ద్వారా అందించాలని, ఉత్తమ ఫలితాలు సాధించుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి యొక్క స్థితిగతులను నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారము వారి యొక్క ఆరోగ్య వివరాలను నమోదు చేస్తూ ఉండాలని తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, ప్రిన్సిపాల్‌లు ఉపాధ్యాయునిఉపాధ్యాయులు నిత్యం పిల్లలకు అందుబాటులో ఉంటూ విద్యాబోధనలు, వారి యొక్క స్థితిగతులను గమనిస్తూ ఉండాలని తెలిపారు. వసతి గృహాలలోని పరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచు కుంటూ శానిటేషన్ చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో వీరస్వామిలు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్
- దామరవంచ గిరిజన గురుకుల పాఠశాల తనిఖీ..



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల పాఠశాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం రాత్రి గురుకుల పాఠశాల విద్యార్థులకు బొబ్బర్లు తిని అస్వస్థకు గురికాగా శుక్రవారం గూడూరులో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించారు. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ గురుకుల పాఠశాలను సందర్శించారు. గిరిజన గురుకుల పాఠశాల లోని పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి తరగతి గది తిరిగి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం నాణ్యమైన భోజనం మెను ప్రకారం అందిస్తున్నారా..? అని అడిగి తెలుసుకున్నారు. వంటగదిని, స్టోర్ రూమ్ లోని వివిధ రకాల కూరగాయలను, నిల్వ ఉన్న బియ్యం బస్తాలను పరిశీ లించారు. తదుపరి ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం తప్పక నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను మందలించారు. అనంతరం ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. త్వరలో 10వ తరగతి పరీక్షలు దగ్గర లో ఉన్నందున విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు మాధవపెద్ది ప్రదీప్‌రెడ్డి, నాయకులు రమేష్, పద్మ, శంకర్‌నాయక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఢిల్లీ ఫలితాలే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంటాయి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూర్

ఢిల్లీలో వెలువడిన ఫలితాలే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలోనూ ఉంటాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై స్పందించి మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన ఎఫెక్టే నేటి ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా రావడానికి కారణమన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వ వైఫల్యాలే ఈఫలితాలకు కారణమయ్యాయన్నారు. ఇక్కడ ప్రభుత్వం నడపడం చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ స్టార్ కాంపైనర్ గా ఊపుకుంటూ వెళ్లి ఢిల్లీలో ప్రచారం చేస్తే పార్టీపై ఉన్న నమ్మకం పూర్తిగా పోయి బోర్లా పడ్డాడని, వీళ్ళ వైఫల్యమే కాంగ్రెస్ పార్టీకి దేశ రాజధానిలో పరువు తీసేలా చేసిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే తరహా ఫలితాలు ఉంటాయన్నారు. .వచ్చే జనరల్ ఎలక్షన్స్ లలో కూడా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఇదే తరహాలో గుండు సున్నా రావడం ఖాయమని, కాంగ్రెస్ పని అయిపోయిందని, మొన్న మహారాష్ట్ర, ఇవ్వాల ఢిల్లీలో ఎక్కడా ప్రజలు పట్టించుకోలేదని, లోకల్ బాడీ ఎన్నికల్లో ఇక్కడా అదే జరుగుతుందని జోస్యం చెప్పారు.అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, అందుకే ప్రజలు తిరగబడుతున్నారన్నారు. పంటలకు నీళ్లు ఇయ్యలేని స్థితిలో ఈప్రభుత్వం ఇప్పుడు ఉన్నదని, రేషన్ కార్డులకు మీ-సేవా దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలను మోసం చేస్తారని అని ప్రశ్నించారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నారని, కుల గణనలో వివరాలు తీసుకున్నారని, గ్రామ సభల పేరిట డ్రామా చేశారన్నారు. కాంగ్రెస్ పాలనలో దరఖాస్తులు అంటూ మోసం చేస్తున్నారని, జనాల్లో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు, ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేసి, నిరుపేదలకు, రైతులకు బాసటగా నిలవాలని ఈసందర్భంగా దయాకర్ రావు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, డాక్టర్ సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య నాయకులు శ్రీనివాసరావు, కాలు నాయక్, కుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అడిగినంత ఇస్తాం ..!

- అక్రమంగా అనుమతులు ఇవ్వండి..
- అవసరమైతే అపార్ట్‌మెంట్ ఇస్తాం..
- అడ్డదారిలో అపార్ట్‌మెంట్ భవనం కోసం దరఖాస్తు
- పోతిరెడ్డి కుంట నాలా సర్వే చేస్తున్న అధికారులు



నవతెలంగాణ-మహబూబాబాద్

తరతరాలుగా అన్న-దమ్ములు, అక్క చెల్లెలు, అన్నా- చెల్లెలు, తండ్రి - కొడుకులు, కుటుంబ వివాదాలు, భాగస్వాములు వివాదాల మధ్య ఉన్న భూములను అడ్డికి పావుసేరు చొప్పున కొనుగోలు చేసిన రాజకీయ రాబంధువులు ఆభూములను ఎలాగైనా దక్కించుకోవాలని కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాజకీయ రంగుతో అవినీతి రెవెన్యూ అధికారుల అండదండలతో కాసులు పెట్టి భూములు సంపాదించుకున్న అక్రమార్కులు ఆభూములను దక్కించు కోవడం కోసం మున్సిపాలిటీలో భారీ అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. మున్సిపాలిటీకి చెందిన ప్రధాన అధికారి ఒకరు మరికొన్ని నెలలో పదవీ విరమణ పొందనున్న నేపథ్యంలో ఆ అధికారికి పచ్చ నోట్లు ఆశ చూపి పర్మిషన్ ఇవ్వాల్సిందిగా ప్రదక్షిణ చేస్తున్నారు. మానుకోట పట్టణం చుట్టూ ఉన్న చెరువుల నాళాలు కబ్జాకు గురి కావడంతో చెరువు మత్తడి నీళ్లు ఎటు పోవాలో అర్థం కాక మానుకోటపై పడడంతో మానుకోట పట్టణం మునిగిపోయింది. పట్టణానికి మూడు రోజులపాటు రాకపోకలు స్తంభించిపోయాయి. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి పాత బజార్‌కు, కొత్త బజారుకు మధ్యలో బంధం తెగిపోయింది. వివిధ కాలనీలకు మానుకోట పట్టణానికి మధ్య రహదారి బంధం తెగిపోయింది. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంతకాలం ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు అండదండలతో భూ కబ్జాలు చేసిన అక్రమార్కులు ఇప్పటికే కాంగ్రెస్ ఎమ్మెల్యేల పంచన చేరారు. వారితో ఫోటోలు దిగి ఫోజులిస్తూ తాము ఎమ్మెల్యేల బంధువులమంటూ చెప్పుకుంటున్నారు. బీరకాయ సుట్టరికం కలుపుతూ అధికార యంత్రాంగాన్ని ప్రలోభ పెడుతున్నారు. ఇదే క్రమంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వెనుక ఉన్న పోతిరెడ్డికుంట మత్తడి నీళ్ల నాలపై అక్రమంగా అనుమతులు ఇవ్వాలంటూ అపార్ట్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ప్రధానంగా మూడు కిలోమీటర్ల పొడవు ఉన్న మత్తడి నీళ్ల వాగు ఇప్పటికే చాలా వరకు కబ్జాకు గురి అయింది. ఈనాలాకు సమీపంలో ఇప్పటికే అపార్టుమెంట్లు వెలిశాయి. ఈ నాలా వెంకటేశ్వర బజార్ వెనుక వైపు నుంచి పత్తిపాక వెనక వైపు నుంచి ఐఎంఏ హాల్ వద్ద నుంచి పోయి బంధం చెరువులో కలుస్తుంది. ఈ నాలా వెడల్పు సుమారు 60 ఫీట్లు ఉన్నట్లు సమాచారం. మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈమత్తడి నీళ్ల వాగు ఇప్పటికే కబ్జాకు గురైంది. ఈనాలా పై అక్రమంగా భూములు రిజిస్ట్రేషన్ చేసుకున్న కొంతమంది బడా రాజకీయ నాయకులు అక్రమంగా అనుమతి ఇవ్వాలని మున్సిపాలిటీ చుట్టూ నీటిపారుదల శాఖాధికారులు చుట్టూ చెక్కర్లు కొడుతున్నారు. ఇప్పటికే ఈప్రాంతంలో అక్రమ రిజిస్ట్రేషన్ జరగాయని గత సంవత్సరం క్రితం ఉన్న రెవెన్యూ అధికారి, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ భవన నిర్మాణ అనుమతులను అపార్ట్‌మెంట్ అనుమతులను తిరస్కరించారు. మహబూబాబాద్‌లో మున్సిపాలిటీ పాలకవర్గం ముగిసి పోవడంతో మున్సిపల్ అధికారులు ఇష్టారాజ్యంగా అనుమతులు ఇచ్చే అవకాశం ఉందని విమర్శలు వస్తున్నాయి. ఈక్రమంలో మున్సిపల్ పాలకవర్గం లేకపోవడంతో అధికారులను మంచిగా చేసుకొని ఎలాగైనా అపార్ట్‌మెంట్ అనుమతులు పొందాలని సదరు భూ కబ్జాదారు అపార్ట్‌మెంట్ కోసం అక్రమంగా ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఇదే క్రమంలో మున్సిపల్ అధికారులు తాము అనుమతి ఇవ్వాలంటే నీటిపారుల శాఖ నుంచి ఎన్ఓసీ తెచ్చు కోవాలని తిరకాసు పెట్టారు. దాంతో సదరు అపార్ట్‌మెంట్ యజ మానులు అనుమతుల కోసం గత ఏడాది క్రితమే నీటిపారుదల శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. అప్పుడు అక్కడ ఉన్న ఈఈ, డీఈలు అనుమతి నిరాకరించారు. ప్రస్తుతం గతనెలతో సదరు ఈఈ పదవీ విరమణ చేయడం అప్పుడు ఉన్న డీఈ సెలవు పై వెళ్లడంతో పక్క మండలానికి చెందిన డిఈ కి ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ప్రస్తుతం నీటిపారుదల శాఖలో ఇన్‌ఛార్జ్ అధికారుల హవా కొనసాగుతుంది. సద రూ ఇన్‌ఛార్జ్ అధికారులను తమకు అనుకూలంగా చేసుకొని, అడిగిన కాడికి ముట్టజెప్పి అక్రమంగా అనుమతులు తీసుకోవడానికి భూకబ్జాదారులు ఎత్తుగడలు వేసినట్లు సమాచారం. ఈక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈ డీఈ, డీఎస్పీ జిల్లా అధికారులు గత మూడు రోజులుగా పోతిరెడ్డి కుంట నాలపై సర్వే నిర్వహిస్తున్నారు. భూకబ్జాదారుల ఒత్తిడికి నీటిపాదుల శాఖాధికారులు గురవుతారా లేదా నిక్కచ్చిగా నిబంధన ప్రకారం ఎన్ఓసీ తిరస్కరిస్తారో వేచి చూడాల్సిందే.



ఆధ్యాత్మికత తోనే మానసిక ప్రశాంతత..

- గీతా ఆశ్రమ వ్యవస్థాపకులు జ్ఞాన చైతన్యానంద స్వామి

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని జగద్గురు గీతా ఆశ్రమ వ్యవస్థాపకులు జ్ఞాన చైతన్యానంద స్వామి తెలిపారు. శనివారం మండలంలోని వెలికట్ట గ్రామ శివారులో నెలకొల్పిన జగద్గురు గీత ఆశ్రమ 20వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాకవి బమ్మెర పోతన విగ్రహాన్ని ప్రతిష్టించారు. చీరాలకు చెందిన ప్రణవానంద స్వామి, కోరుట్లకు చెందిన జగదీశ్వర్ ఆనందగిరి స్వామి ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా చైతన్యానంద స్వామి మాట్లాడుతూ ఈర్ష్యా, అసూయ, ద్వేషాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని, ప్రజల్లో భక్తిభావం పెరిగినప్పుడే మానసిక అశాంతి తొలుగుతుందన్నారు. మనకు అందించిన అమూల్య సంపద భగవద్గీత అని, అది చదివినంతలో సరిపోదని, వంట పట్టించుకొని ఆచరించాలన్నారు. భారతదేశం ఎంతో గొప్పదో చెప్పడానికి భగవద్గీత ఒకటి చాలన్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ సభ్యులు గురిజాల సోమిరెడ్డి, ప్రతి కంఠం వెంకటేశ్వర రాజు, బోయిన రవీందర్, చిత్తలూరి సతీష్, పబ్బోజు వెంకటాచారి, వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-గార్ల:

ఇండియన్ పీనల్ కోడ్ చట్టాలపై విద్యార్థులు పాఠశాల దశ నుండే అవగాహన కలిగి ఉండాలని జిల్లా జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు ప్రభుత్వ చట్టాల పై నిర్వహించిన అవగాహన సదస్సులో జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి మాట్లాడారు. బాల్య వివాహాల చట్టం, ఫోక్సో చట్టం, బాల కార్మికుల చట్టం, వరకట్న వేధింపుల చట్టం, ప్రస్తుతం వచ్చిన కొత్త చట్టాల పై అవగాహన కల్పించారు. సెల్ ఫోన్లు వినియోగంలో, సైబర్ నేరగాళ్ల చేతిలో మోస పోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు అవగాహన ఏర్పరచుకొని తమ తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ మెసేజ్ లు, లోన్ యాప్‌లపై స్పందించ వద్దన్నారు. విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై అవగాహన కలిగి సమాజం పట్ల, తమ కుటుంబాల పట్ల బాధ్యత గా ఉండాలని చెప్పారు. ఈసందర్భంగా న్యాయవాది విశ్వ జంపాల రచించిన విద్య, వైద్యం జాతీయీకరణ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముందుగా మర్రిగూడెంలోని శ్రీ వేట వేంకటేశ్వరస్వామి ఆలయం లో జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసదస్సులో ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ సంస్థ బాధ్యులు ముక్కెర మల్లయ్య, గార్ల- బయ్యారం సీఐ బి.రవికుమార్, ఎస్సై ఎస్‌కే.రియాజ్‌పాషా, కస్తూరిబా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, స్థానిక న్యాయవాదులు కృష్ణారెడ్డి, ఎం.లక్ష్మణ్, పాఠశాల అధ్యాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా దుండి మురళి ఎన్నిక



నవతెలంగాణ-చిన్నగూడూరు

చిన్న గూడూరు మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన దుండి మురళి ముదిరాజ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా శనివారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్. కిష్టయ్య ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనను నియమించిన జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీధర్ స్వామి, రాష్ట్ర నాయకులు తోటా లాలయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజన గురుకులాన్ని సందర్శించిన వైద్యాధికారి



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని దావరం నుంచి గిరిజన గురుకుల పాఠశాలను మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి మురళీధర్ శనివారం సందర్శించారు నలుగురు విద్యా ర్థులు అస్వస్థకు గురికాగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం కూడా విద్యార్థులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు క్యాంపును పరిశీలించారు. విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. తనిఖీల్లో భాగంగా పాఠశాలలోనే పరిసరాలను, స్టోర్‌రూం, వంటగదిని క్షుణ్ణంగా పరిశీలించారు విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సుధీర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, విజయ్ కుమార్, శ్రావణ్‌కుమార్, అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమునా, వైద్య సిబ్బంది, గురుకుల పాఠశాలల ఆర్‌సీవో హరి సింగ్, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ రమేష్‌లు పాల్గొన్నారు.

మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాల రమేష్



నవతెలంగాణ-మరిపెడ

మిర్చి క్వింటాకు రూ.ఇరవై ఐదు వేల మద్దతు ధర నిర్ణయం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నాఫేడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కందాల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కందాల రమేష్ అధ్యక్షతన ప్రజా సంఘాల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి ధర క్వింటాకు రూ.ఇరవై ఐదు వేలు నిర్ణయం చేసి ప్రభుత్వ కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫిబ్రవరి 10న ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో రైతు సంఘం నాయకులు అల్లీ శ్రీనివాస్, యామిని నారాయణ, షేక్ షరీఫ్, రాజశేఖర్,స్వామి, నరేష్, మహేష్, యలయ్య, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

- ఎస్సై క్రాంతి కిరణ్

నవతెలంగాణ-పెద్దవంగర:



అనుమతులు లేకుండా ట్రాలీ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న ఆరు పశువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని అవుతాపురం గ్రామ శివారులో పోలీసులు శుక్రవారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో నాంచారి మడూరు నుండి జనగాం జిల్లా నవాబ్ పేట మార్కెట్ కు వెళ్తున్న ఆటో ట్రాలీని ఆపి తనిఖీలు చేశారు. అందులో అనుమతులు లేకుండా ఆవు, రెండు లేగ దూడలు, గేదె, రెండు గేదె దూడలు తరలిస్తున్నట్లు గుర్తించారు. అనంతరం ఆ పశువులు, ఆటో ట్రాలీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం, గుండ్య తండాకు చెందిన బానోతు నారాయణ, వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం, గోప్య తండాకు చెందిన భూక్యా రాములు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పశువులను సంరక్షణ కోసం వర్ధన్నపేట లోని బృందావన గోశాలకు తరలించారు.



డీఈఐసీ సెంటర్ తనిఖీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ జీజీహెచ్‌లో ఉన్న డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ను శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ తనిఖీ చేశార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కి వచ్చిన రిఫరల్ కేసులకు, ఫిజియోథెరపీ, వినికిడి లోపం ఉన్న వారికి మానసిక సమస్యలు ఉన్నవారికి, ఆరోగ్య సేవలు అందించాలని, అదేవిధంగా రాష్ట్రీయ బాల స్వస్థి కార్యక్రమం రిఫరల్ చేసిన కేసులు అన్నింటిని ఆరోగ్య సేవలు విధిగా అందించాలని, సమయపాలన పాటించాలన్నారు. ఈసందర్భంగా సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రవణ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డెంటల్ మెడికల్ ఆఫీసర్ వసుమతి, డైట్ మేనేజర్ విఘ్నేశ్వర్, సైకాలజిస్ట్ నాగరాజు, స్పెషల్ ఎడ్యుకేటర్ గంగాధర్, ఆడియోలజిస్ట్ శిరీష, స్టాఫ్ నర్స్ మాలత, సోషల్ వర్కర్ బాలాజీ, రాజ్‌కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం కల్వలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కల్వల స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల వృత్తులను తయారు చేసే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి. ఇలాంటి వృత్తి లో పనిచేయడం మాకు గర్వంగా ఉందని , మీరు భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా ఉద్యోగం సంపాదించి, విద్యా రంగంలో ఉన్నత స్థాయికి చేరాలని, చదువు నేర్పిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మీఊరికి, ప్రాంతానికి మంచి పేరు తీసుకుని రావాలన్నారు.ఈకార్యక్రమంలో ఎంఈవోగా కె. స్ఫూర్తి, ప్రధానోపా ధ్యాయులుగా ఎ.హర్షిత, ఉపాధ్యాయులుగా మన్విత, భవాని, మేఘన, శృతి, యాస్మిన్, సహర, నీహారిక, తేజస్విని, అలకనంద, నిత్యశ్రీ,, ఎ.హర్షిత్, ఈశ్వర్, ఎస్,. వర్షిత్, టి.వర్షిత్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులైన గోపి, స్వరూప, హరికృష్ణ, కృష్ణ, శ్రీదేవి, మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట టీపీటీఎఫ్ నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర విద్య పరిరక్షణ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయం ముందు శనివారం టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అందులో భాగంగా టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కవిత మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అన్ని రంగాలతోపాటు విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తామని, విద్యకు బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయిస్తామని ప్రకటించిందన్నారు. రాహుల్ గాంధీ కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేవిద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని జోడో యాత్ర సందర్భంగా ప్రకటించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం వార్షిక బడ్జెట్ ఫిబ్రవరి నెలలో ప్రవేశపెట్టబోతున్నదని, ఈపరిస్థితుల్లో ప్రభుత్వాన్ని విద్యకు బడ్జెట్ పెంచాలని పెద్ద ఎత్తున ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.భాస్కర్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.నాగరాజు, బి.రాజు, జిల్లా కార్యదర్శి తొండం జనార్ధన్, ఎస్.విష్ణువర్ధన్, బి.రాజు , గుడిబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్సులు వితరణ



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని చిన్న ముప్పారం గ్రామ రాజీవ్ సెంటర్ యూనివర్సల్ కింగ్స్ క్రికెట్ టీం క్రీడాకారులకు గ్రామానికి చెందిన ఆది చందు, పాశం యకంబ్రం స్పోర్ట్స్ దుస్తు లను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ క్రీడల్లో పథకాలు సాధించి గ్రామానికి మంచి పేరు తేవాలని క్రీడాకారులకు సూచించారు. ఈకార్యక్రమంలో రాయిలి శేఖర్, కారు పోతుల అశోక్, కామినేని హరికృష్ణ, దాసరి ఉప్పలయ్య, కారు పోతుల సతీష్, సుదగాని వెంకట్రాములు క్రీడాకారులు సుమన్, సతీష్, మనోజ్, సంతోష్, రాకేష్, మహేష్, సాయి కృష్ణ, రాకేష్, చందు, భరత్, ప్రవీణ్, గౌతమ్, మనోజ్, సందీప్, పండు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కావాలనే కలకు అడ్డుగా పేదరికం

దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల కేంద్రానికి చెందిన ఎస్సీ నేతకాని నిరుపేద కుటుంబానికి చెందిన గంట లక్ష్మి-వెంకటస్వామి దంపతుల కుమార్తె గంట జ్యోత్స్న ఎంబిబిఎస్‌లో సీటు సాధించి ఖమ్మం జిల్లాలోని మమత మెడికల్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతుంది. ఆమె తల్లిదండ్రులు వారికి ఉన్నకొద్దిపాటి భూమిని కూతురు చదువు నిమిత్తం అమ్ముకున్నారు. ప్రస్తుతం జ్యోత్స్న వాళ్ల నాన్న బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నారు.అమ్మ కూలినాలి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంది. డాక్టర్ కావాలంటే ఇంకా రెండేండ్లు చదువు చదవాల్సి ఉంది. కానీ ఆ చదువుకు అయ్యే ఖర్చులను ఆ కుటుంబం భరించేస్థితిలో లేదు. కనుక నిరుపేద కుటుంబానికి చెందిన జ్యోత్స్న చదువు కోసం దాతలు సాయం అందించాలని ఆమె కోరారు. సాయం అందించే దాతలు సెల్ నెంబర్ 9502678743కు ఫోన్ పే,గుగల్ పే చేయాలని విజ్ఞప్తి చేశారు.

కాళేశ్వరంలో ఉచిత వైద్య శిబిరాలు



నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాలేశ్వరంలోశ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థానంలో మహా కుంభాభిషేకం సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ సుష్మిత ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ సుస్మిత మాట్లాడుతూ మహా కుంభాభిషేకం సందర్భంగా రెండు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించామని, ఒకటి దేవస్థానం ముందు పాత కార్యనిర్వహలయాఅధికారి ఆఫీస్ వద్ద,కాలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు చోట్ల ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు.అత్యవసర చికిత్స నిమిత్తం రెండు 108అంబులెన్స్ వాహనాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఎమర్జెన్సీ డ్రగ్స్ అందుబాటులోఉంచి ఈ క్యాంపు డ్యూటీలలో డాక్టర్స్, సూపర్ వైజర్స్, హెల్త్ అసిస్టెంట్‌లు, స్టాఫ్‌నర్స్‌లు, ఫార్మాసిస్ట్‌లు ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు, కంటిజెంట్ వర్కర్స్ డ్యూటీలో ఉంటున్నట్టు తెలిపారు.

కెటికె 8 ఇంక్లైన్ మైన్ ఉద్యోగులకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-గణపురం

కెటికె 8ఇన్‌క్లైన్ మైన్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు శనివారం సింగరేణి అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు. విధులకు గైర్హాజరు అవుతున్న కారణంగా వారి ఇండ్లల్లోకి వెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చారు. జనవరి నెలలో 10కంటే తక్కువ మస్టర్లు ఉన్న ఉద్యోగులను గుర్తించి మొత్తం 126 మంది ఉద్యోగుల జాబితాను తయారు చేశారు. దశల వారీగా వారి ఇళ్లకు వెళ్లి కౌన్సిలింగ్ చేస్తున్నట్లు కెటికె 8 ఇన్‌క్లైన్ మైన్ సంక్షేమ అధికారి సాయికృష్ణ తెలిపారు. ఈ క్రమంలో 31మంది ఉద్యోగుల ఇళ్లను సందర్శించి, విధుల్లో క్రమశిక్షణ పాటించడం, సంస్థ లక్ష్యాలను చేరుకోవడం వంటి విషయాల్లో అవగాహన కల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీకాంత్. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో వాహన పన్నులు చెల్లించాలి

రవాణా శాఖ అధికారి సంధాని

నవతెలంగాణ-గణపురం

రవాణా వాహనాలన్నింటికీ నిర్ణీత సమయంలో వాహన పన్నులు చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక సంవత్సరం ముగింపు సమయం దగ్గర పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన ఆర్థిక రాబడి టార్గెట్ కోసం రవాణా శాఖ సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలు ఎదురైతే కేసులు రాయడం జరుగుతుందన్నారు. ఇలాంటి వాహనాలకు అపరాధ రుసుము భారీ పెనాల్టీలతో పాటు నిర్దేశిత వాహన పన్నులు విధిగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ఇతర వాహనదారులు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలన్నారు. వాహనాలను కండిషన్‌లో పెట్టుకోవాలన్నారు. వాహన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు.



ఒత్తిడిని జయించడానికి మార్గమే ధ్యానం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఒత్తిడి చేయించడానికి ధ్యానమే ప్రధాన మార్గమని బాలాజీ ఇంటి గేట్ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ తెలిపారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో విద్యార్థులకు సింగరేణి సర్వాత్మ పిరమిడ్ ధ్యాన వారు ధ్యానం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు ప్రతి రోజు ఒక గంట ధ్యానం చేయ డం ద్వారా ఒత్తిడి జయించ వచ్చని, ఆరోగ్యంగా ఉండడం ద్వారా మనం లక్ష్యాలను సాధించవచ్చని ధ్యానం ద్వారా ఆహ్లాదకరమైన జీవి తాన్ని గడపవచ్చనని తెలియజేశారు.ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ధ్యానం పై అవగాహన కల్పించడానికి విచ్చేసిన సింగరేణి సర్వాత్మ పిరమిడ్ ధ్యాన కేంద్రం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తూ, విద్యార్థులు విద్యతో పాటు మానసిక ఒత్తిడిని జయించడానికి ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు నిత్యం ధ్యానం చేయడం ద్వారా మనం అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చనిదిశా నిర్దేశం చేశారు. అవగాహనలో భాగంగా విద్యార్థులకు ధ్యానం ప్రదర్శించి చూపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో నేతకానీలకు తీవ్ర అన్యాయం

తెలంగాణ నేతకానీ మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం మండల అధ్యక్షులు గోగుల నాగేందర్

నవతెలంగాణ-మహదేవపూర్

ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నేతకాని కులస్తులను అవమానించి తీవ్రంగా అన్యాయం చేసిందనితెలంగాణ నేతకానీ మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం మండల అధ్యక్షులు గోగుల నాగేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో ఏ,బి,సి లుగా ఏర్పాటు చేసిన గ్రూపులలో నేతకాని కులస్తులను సీ గ్రూప్‌లో ఉంచి నేతకాని కులానికి అన్యాయం చేసిందన్నారు. గతంలో గ్రూపు-బీలో ఉన్న బేడ, బుడ్గ జంగాలను ప్రస్తుత జనాభా 1.11.710,2.141 శాతం ఇప్పుడు వెనుకబడిన కులాల జాబితాలోకి మార్చారు. దళితుల్లో అధిక జనాభా కలిగి, వెనుకబడి ఉన్న కులాల జాబితాలో ఉన్న నేతకాని వర్గాన్ని అభివృద్ధి చెందిన మాల కులాల జాబితాలో పెట్టడం ఎంతవరకు సమంజసమని నాగేందర్ ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కోరారు. నేతకానీల హక్కుల సాధనకు ఉద్యమ కార్యాచరణ రూపొంది స్తున్నామని త్వరలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో నేతకాని మహర్ ముఖ్య నాయకులతో నేతకానిల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.





కొండాయి బ్రిడ్జికి నిధుల మంజూరు

హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మండలంలోని కొండాయి బ్రిడ్జి నిర్మాణంకోసం రూ.16కోట్ల నిధులు మంజూరు చేసినందుకుకాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమా వేశంలో పార్టీ మండల అధ్య క్షుడు రఘు మాట్లాడుతూ కొండా యిలో కూలిపోయిన బ్రిడ్జి స్థానంలో హైలెవల్ బ్రిడ్జిని నిర్మించేందుకు తొలుత రూ.9.50 కోట్లు మంజూరు చేశారన్నారు. అయితే బ్రిడ్జి ఎస్టిమేట్స్ వేసిన తర్వాత ఆ నిధులు సరిపోవని మంత్రి సీతక్క సీఎం దృష్టికి తీసుకెళ్లగా దాన్ని రూ.16కోట్లకు పెంచినట్లు రఘు తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే ఏజెన్సీ ప్రజల కళ నెరవేరుతుందన్నారు.కార్యక్రమంలో ఇర్సవడ్ల వెంకన్న, గుడ్ల దేవేందర్, వసంత శ్రీనివాస్, ఆయూబ్, ఖలీల్, లాలయ్య, నర్సింహారావు, బాలరాజు, రియాజ్, సులేమాన్, రాములు, రవీందర్, ప్రసాద్, మొండయ్య రాంబాబు పాల్గొన్నారు.

కొక్కు శ్రీనివాస్‌కు బీజేపీ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని బీజేపీ నాయకులు కొక్కు శ్రీనివాస్ ఇటీవల గుండె సంబంధించిన అనారోగ్యంతో వరంగల్ హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటికి రావడంతో శనివారం బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీధర్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి జోగేశ్వర్‌రావు, నాయకులు పూర్ణచందర్ రాజు, సంతోష్, మహేష్, సాయి, మనోజ్, కార్యకర్తలు పరామర్శించారు.

క్రీడలతో మానసికోల్లాసం

రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి ధనుసరి సూర్య

బొల్లెపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-తాడ్వాయి

క్రీడలు మానసికోల్లాసానికి, శరీర ధారుఢ్యానికి ఉపయోగపడతాయని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ అన్నారు. శనివారం మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. అనంతరం



అల్లిగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి ప్రభాకర్ కూతురు కర్ణవేదన ఫంక్షన్‌కు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం లింగాల బంధాల గ్రామాల ఎంపిటిసి పరిధిలోని క్లస్టర్ ఇంచార్జీలను నియమించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, మేడారం ట్రస్టు చైర్మన్ లచ్చుపటేల్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వంటిది ప్రశాంత్, నాయకులు సునీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే విద్యార్థులకు భవిష్యత్తు

సినీ హీరో సంజోష్

విద్యార్థులకు స్కూల్ షూస్, టై, బెల్ట్‌ల పంపిణీ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని మండలంలోని శంకరాజుపల్లికి చెందిన బేవర్స్ సినిమా హీరో సంజోష్ అన్నారు. శనివారం మండలంలోని రామన్నగూడెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు సినిమా హీరో సంజోస్ టై, బెల్ట్, షూస్, నోటు బుక్కులను ఉచితంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన సొంత మండలానికి ఏదైనా చేయాలనే ఉద్దేశంతో చదువుకుంటున్న 150మంది విద్యార్థులకు తనవంతు సాయం చేశామన్నారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 96మందికి ఎగ్జామ్ కిట్స్ అందజేశామన్నారు. విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేసినట్లు తెలిపారు. తను ఎంతో కష్టపడి సినీ రంగంలోకి



వెళ్లి హీరో అయ్యానన్నారు. బేవర్స్ సినిమా ద్వారా అరంగ్రేటం చేశానని, ప్రస్తుతం సోదర సినిమా త్వరలో రిలీజ్ అవుతుందన్నారు. సినిమాను ఆధరించి మరింత ఉన్నత స్థాయికి ఎదిగేలా దీవించాలని మండల ప్రజలు, విద్యార్థులను సంజోష్ కోరారు. కార్యక్రమంలో విజన్ కంపెనీ కో ఫౌండర్ ఉపేంద్ర రాజ్‌పల్లి, రామన్న గూడెం పాఠశాల హెచ్ఎం కొయ్యడ మల్లయ్య, కోడి వెంకటేశ్వర్లు, పెండ్యాల ప్రభాకర్, సయ్యద్ సర్వర్, రాములు, రమాదేవి, నూతి రమేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-టేకుమట్ల

యువత క్రీడల్లో రాణిస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ అన్నారు.ఈ నెల 25నుంచి టేకుమట్ల మండల కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల పోస్టర్‌ను సతీష్‌గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టేకుమట్ల మండల కేంద్రంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతి 1లక్ష రూపాయలు, రెండో బహుమతి రూ.50వేలుగా నిర్ణయించి నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టేకుమట్ల మాజీ జడ్పీటిసి పులి తిరుపతిరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి, కత్తి సంపత్, కొయ్యల చిరంజీవి,ఆదిరఘు, పొలాల సరోత్తంరెడ్డి,



దొంతుల శ్రీను, కృష్ణారావు, తోట మహేందర్, దొడ్డ మల్లికార్జున్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోలుగూరి అనిల్,రేణిగుంట్ల శ్రీధర్, రాజేందర్, షరీఫ్, రంజి త్, సతీష్, విగ్నేష్, నవీన్, వినయ్, శ్రీకాంత్, శంకర్ పాల్గొన్నారు.

మంత్రి మెప్పు కోసమే బీఆర్ఎస్ నాయకులపై ఆరోపణలు

బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు హరీష్

మాజీ ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మెప్పుకోసమే బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు అర్థరహితమైన ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు జాగరి హరీష్, తాడిచెర్ల మాజీ ఎంపిటిసి రావుల కల్పన మొగిలి అన్నారు. శనివారం తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాడిచర్ల-భూపాలపల్లి రోడ్డు



నిర్మాణంపై కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేదని విమర్శించారు. మంత్రి మెప్పుకోసమే అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాడిచెర్ల-భూపాలపల్లి రోడ్డు నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేదన్నారు. రోడ్డు నిర్మాణం గురించి అడిగితే ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ ఇలా ఎన్ని రోజులు పబ్బం గడుపుతున్నారని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ 20ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు కూడా మండల కార్యాలయాలు తాడిచర్లకు తీసుకురాకపోతే, తమ నాయకుడు ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు సంవత్సరాల కాలంలోనే మంథని నుండి కార్యాలయాలు తాడిచెర్లకు తీసుకొచ్చిన ఘనత పుట్ట మధుదేన్నారు. పుట్ట మధు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రోడ్లు బ్రిడ్జిలు తీసుకువచ్చి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించారని అన్నారు.

విద్యారంగానికి 20శాతం బడ్జెట్ కేటాయించాలి

తెలంగాణ విద్య పరిరక్షణ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యారంగానికి 20శాతం బడ్జెట్ కేటాయించాలని జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు తెలిపారు. తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ,రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపులో భాగంగా శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్టీరింగ్ కమిటీ ఆధ్వ ర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.....రాష్ట్రంలో ప్రవేశ పెట్టబోయే బడ్జెట్లో విద్యారంగాన్ని ప్రాధాన్యతా రంగంగా గుర్తించి 20శాతం నిధులు



కేటాయించాలని డిమాండ్ చేశారు. అధిక నిధులు కేటాయించడం వలన విద్యారంగం మౌలిక వస తులు అభివృద్ధి జరిగి ఆకర్షణీయమైన వాతావరణం ఏర్పడి విద్యార్థుల నమోదు జరుగుతుందని.గత ప్రభుత్వం హయాంలో అనుసరించిన తప్పుడు విధానాలు అనుసరించకుండా ఆ విధానాలను గుణపాఠంగా తీసుకొని నేటి ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధికరమైన రీతిలో సంస్కరించేలా విధానాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ అనేక పాఠశాలల్లో సౌకర్యాల కొరతతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతు న్నారని, ముఖ్యంగా నీటి సౌకర్యం కాంపౌండ్ వాల్స్,వాష్ రూమ్స్ పారిశుద్ధ్యం సరిగా నిర్వహణ లేక పాఠశాలలు ఇబ్బందికర వాతావరణంలో నడుస్తు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో రమణారెడ్డి,సేవా నాయక్ ,ప్రవీణ్, తిరుపతి, శివశంకర్, రామ్‌సింగ్, వీరేశం, వీరయ్య, ప్రభాకర్, మౌనిక, పల్లవి, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ అధ్యక్షతన స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలోని ఆరు నుంచి తొమ్మిదవ తరగతి వరకు తరగతులకు పాఠాలను బోధించారు. మంత్రిగా, పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా, విద్యాశాఖ అధికారిగా భిన్నమైన పాత్రల్లో విద్యార్థులు చక్కగా అభినయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులుగా అధికారులుగా రాజకీయ నాయకులుగా చక్కటి ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, పిసి చైర్పర్సన్ ఎర్రం సుమతి బహుమతులను అందజేశారు. అనంతరం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులంతా చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఇదే స్థాయిలో ఉద్యోగులుగా రాజకీయ ప్రముఖులుగా దేశ సేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమణి ప్రసాద్ జమున రామారావు గణేష్ పావని వీరనారాయణ రాజ్యలక్ష్మి గడ్డం శ్రీనివాస్ ప్రవీణ్ గుండారం శ్రీనివాస్ పోషన్న మహాదేవి రాజయ్య అల్లం శ్రీనివాస్ రాస మల్ల సురేందర్ పాల్గొన్నారు.



నీటి సమస్యను పరిష్కరించాలి

సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోనీ కారల్ మార్క్స్ కాలనీ 25వ వార్డులో ఉన్న బోరును మరమ్మత్తు చేయించి నీటి సమస్యను పరిష్కరించాలని శుక్రవారం సీపీఐ 25వ వార్డు శాఖ సమితి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ 25వ వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉందని. వేసవికాలం సమీపిస్తున్నందు. నీటి కొరత లేకుండా చూడాలని కోరారు. 25వ వార్డులో రిపేర్‌కు వచ్చిన వచ్చిన బోర్‌కు మరమ్మతు చేయించి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. దీంతో పాటు కాలనీలో ఉన్న సెల్ టవర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల జోసెఫ్, సిపిఐ 25వ వార్డు శాఖ సహాయ కార్యదర్శి యాకూబ్ పాషా, సిపిఐ నాయకులు మట్టి కృష్ణ, నతర చంద్రయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

తునికాకు సేకరణకు ఏర్పాట్లు చేయాలి

పెండింగ్ తునికాకు బోనస్‌ను చెల్లించాలి

అటవీ జంతువుల వల్ల నష్టపోయిన పంటలకు పరిహారమివ్వాలి

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

నవతెలంగాణ-వాజేడు

ఏజెన్సీలోని ఆదివాసులకు, ఇతర పేద మధ్య తరగతి ప్రజలకు తునికాకు రెండో ఆదాయ వనరుగా ఉంది. అలాంటి తునికాకు సేకరణను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేసే కుట్రలు చేస్తున్నాయని, అందులో భాగంగానే ఫిబ్రవరి నెల కావస్తున్న, నేటి వరకు ఏజెన్సీ మండలాల్లో తునికాకు సేకరణకు పనుల టెండర్లకు సంబంధించిన ఎలాంటి చర్యలు అటవీశాఖ అధికారులు చేపట్టకపోవడంతో, ఆదివాసులు ఇతర పేద ప్రజలు వేసవికాలంలో తమకు రెండవ ఆదాయవనరు రాకుండా పోతుందని ఆందోళన చెందుతున్నారని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్, జనవరి నెలలో తునికాకు సేకరణకు సంబంధించిన తునికాకు ప్రూనింగ్ పనుల ప్రక్రియ మొదలుపెట్టి తునికాకు కల్లాల ఏర్పాటుకు పిలిచేవారని, నేటి వరకు ప్రభుత్వం, అటవీశాఖ అధికారులు ఏర్పాట్లు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనివల్ల ఏజెన్సీలో వేలాదిమంది ఆదివాసి,పేద మధ్యతరగతి ప్రజలు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని, వెంటనే ఏజెన్సీ మండలాలైన వాజేడు, వెంకటాపురం మండలాల్లో అటవీశాఖ అధికారులు తునికాకు సేకరణ పనుల ప్రక్రియ ఏర్పాట్లు చేయాలని కోరారు. 2016నుండి 2022వరకు పెండింగ్‌లో వున్న తునిక బోనస్ నిధులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయకుండా అటవీశాఖ అధికారులు అవకతవకలకు పాల్పడి, తునికాకు బోనస్ నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆరోపించారు. వెంటనే లబ్దిదారుల ఖాతాలో తునికాకు బోనస్ నిధులు జమ చేయాలని, అటవీ జంతువుల వలన పంట నష్టపోయిన పంటలను అధికారులు పరిశీలించి, పంట నష్టపోయిన రైతులకు అటవీ శాఖ నుండి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



మొరం అక్రమ తవ్వకాలపై కలెక్టర్ స్పందించాలి

నవతెలంగాణ-వాజేడు

మొరం అక్రమ తవ్వకాలపై జిల్లా కలెక్టర్ స్పందించాలని, గ్రావెల్ దందాను అడ్డుకునేది ఏవరని, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర అధికారులు-గిరిజనేతర కాంట్రాక్టర్లదే దందా నడుస్తుందని, దీనిపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందించినప్పటికీ స్పందించడం లేదని ఏఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దబ్బకట్ల సుమన్ ఆరోపించారు. మొరాన్ని ఎటునాగారంలో ఉన్న పట్టా ఇసుక క్వారీ కోసం అక్రమంగా భారీ యంత్రాల వాహనాల సహాయంతో తరలిస్తున్న ఏజెన్సీ చట్టాలను కాపాడాల్సిన తహసిల్దార్ స్పందించకపోవడం సమంజసం కాదన్నారు. అక్రమ మొరం తవ్వకాలపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఢిల్లీ విజయం చారిత్రాత్మకం

బీజేపీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మణ్‌గౌడ్

మండల కేంద్రంలో బాంబులు పేల్చి పార్టీ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ -తాడ్వాయి

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ భారీ విజయం చారిత్రాత్మకమని బిజెపి సీనియర్ నాయకులు, తాడ్వాయి మండల అధ్యక్షులు తాల్లపెల్లి లక్ష్మణ్‌గౌడ్ అన్నారు. శనివారం ఢిల్లీ గెలుపుతో మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు టపాసులు కాల్చి తు బాంబులు పేల్చు తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అవినీతి



పరులను ప్రజలు ఇంటికి సాగనంపుతార అనడానికి ఢిల్లీ ఎన్నికలే నిదర్శనం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ హయాంలో దేశం సుభిక్షంగా ఉందని, ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకున్నారన్నారు.రాష్ట్రంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయ ఢంకా మోగిస్తుందని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల నాయకులు మల్లెల రాంబాబు, మాదర్ శ్రీకాంత్, సిద్దబోయిన సురేందర్, సుభాష్ గౌడ్, హనుమంత రెడ్డి, కోరిక వెంకట్రాం, దేవి సింగ్, భూక్య శ్రీనివాస్, జీడి ప్రశాంత్, వెంకన్న, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఢిల్లీలో బీజేపీ అఖండ విజయాన్ని పురస్కరించుకొని బిజెపి మండల అధ్యక్షుడు మార్క సతీష్ ఆధ్వ ర్యంలో 163వ జాతీయ రహదారి పసర చౌరస్తాలో శని వారం జాతీయ రహ దారిపై బాణాసంచను పేల్చి మిఠాయిలు పంచుతూ విజ యోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల



అధ్యక్షుడు మార్క సతీష్ మాట్లాడుతూ తెలంగాణలో కూడా రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా సత్తాను చాటడానికి కార్యకర్తలు భాజపా శ్రేణులు సిద్ధంగా ఉండాలని బిజెపి అనుసరిస్తున్న మధ్యతరగతి పేద సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడడమే కాకుండా ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన నరేంద్రుని నాయకత్వంలో మరిన్ని విజయాలు వచ్చేలా మనమంతా కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా విజయకేతనం ఎగుర వేయబోతున్నామని అన్నారు. కాంగ్రెస్‌కు ఢిల్లీలో వరుసగా మూడుసార్లు సున్నా విజయాలతో హ్యాట్రిక్నమోదు చేశారని దేశంలో కాంగ్రెస్ వ్యతిరేక పవనాలు బలపడ్డాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు తక్కళ్లపల్లి దేవేందర్‌రావు, జాడి వెంకట్, ఏనుగు రవీందర్‌రెడ్డి, కొత్త సుధాకర్‌రెడ్డి, కొమురపాలెం ధర్మారావు, నిడుమోలు పాండు , దుగ్గినేని భాను, మేరుగు సత్యనారాయణ, వలుపదాసు రవిశంకర్, ఏదునూరి రమేష్, మధుసూదన్‌రెడ్డి, మంజ్యా నాయక్, మురళి, అంతిరెడ్డి సత్యనారాయణ, తిరుమల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రామచిలుకను పోలీన తాటి గెల

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో కల్లు గీత కార్మికుడు తాళ్లపల్లి సంపత్‌గౌడ్ తాటి చెట్టు ఎక్కి తాటి గెలను గీస్తున్న సంద ర్భంలో రామచిలుకను పోలిన పోద్దాడు గెల కనిపించింది. దీంతో ఆయన ఆ గెలను కట్ చేసి కిందికి తీసుకువచ్చాడు. ఆ గెలను గౌడలు, ప్రజలు ఆసక్తిగా తిలకించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | ఫిబ్రవరి 09 2025 | www.navatelangana.com

కమ్మపెల్లిలో గుప్త నిధుల తవ్వకాలు..

పలువురిపై కేసు నమోదు..

నవతెలంగాణ-నర్సంపేట



గుప్త నిధులకై తవ్వకాలు చేపట్టిన పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ రమణమూర్తి కథనం ప్రకారం శనివారం మండలంలోని కమ్మపెల్లి గ్రామంలో రాయపురి కట్టయ్య అనే వ్యక్తి ఇంటి వెనుక పెరడులో కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా గుప్త నిధుల తవ్వకాలు చేపట్టారు. తవ్వకాల సమాచారం మేరకు ఎస్ఐ రవికుమార్, గిర్దావర్ ఎండీ. రజాక్ ప్రదేశాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. రాయపురి కట్టయ్య, వరంగల్‌కు చెందిన వేణుగోపాల్, కమ్మపల్లి గ్రామానికి చెందిన గద్దం నరేందర్, మొండ్రాయి గ్రామానికి చెందిన గొడుగు నగేష్, కన్నెబోయిన పెద్ద రాజు, నాచినపెల్లి గ్రామానికి చెందిన కూసమమల్ల నరేష్, కాశిబుగ్గకు చెందిన తుమ్మ వినోద్ కుమార్, కొత్తూర్ జెండాకు చెందిన నాంపెల్లి రామకృష్ణ, శ్యామ్‌తో మరికొందరు కలిసి శనివారం తెల్లవారిజామున జేసీబీతో గుప్త నిధుల తవ్వకాలు చేపట్టారని తెలిపారు. ఈ సంఘటనా స్థలంలో తవ్వకాలకు ఉపయోగించిన జేసీబీ యంత్రాన్ని, నిందితుల వాహనం, మరో మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీన పర్చుకొన్నామన్నారు. గిర్దావర్ రజాక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని గోపనపల్లి లోని శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణం లో భాగంగా శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కి శనివారం గ్రామానికి చెందిన బోయిని రాజయ్య-పద్మ కొడుకులు-కోడళ్ల రమేష్-అనిత, సురేష్-కవిత, నరేష్-శ్రావణిలు ఆలయ పునర్నిర్మాణానికి రూ.20,116,అలాగే బెల్లం వేణు - రమాదేవి దంపతులు రూ.10,116, అలాగే నాంపల్లి రాజయ్య రాజాలు - యాకమ్మ దంపతులు రూ.10,116,అదే గ్రామానికి చెందిన వర్కాల అనిల్ రాజ్ - రమ్య దంపతులు ఆలయం పైన రూఫ్ లైట్ల కోసం రూ.15,116, అలాగే సంగెం మండలం లోని లోహిత గ్రామానికి చెందిన అడ్డగట్ల రాజేశ్వర్ రావు, సునీల్ రావు తదితరులు రూ. 5,116, అలాగే మండలం లోని గోపనపల్లి గ్రామానికి చెందిన నాంపల్లి శ్రీనివాస్ - సంధ్య దంపతులు రూ.10,116 లు, అదే గ్రామానికి చెందిన బోయిని శ్రీకాంత్ - అనిత దంపతులు రూ.5,116 తదితరులు విరాళంగా అందజేసినట్లు ఆలయ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

సోమయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన శిల్పి కళాకారుడు మార్త సోమయ్యను శనివారం వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరామర్శించారు. సోమయ్యకు ఇటీవల శస్త్రచికిత్స జరగడంతో మాజీ ఎమ్మెల్యే నరేందర్ వారి నివాసానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్య సేవలు తీసుకొని ఆరోగ్యంగా ఉంటూ వైద్యులు చెప్పిన సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 19వ డివిజన్ యూత్ అధ్యక్షుడు చిలువేరు పవన్ 20వ డివిజన్ అధ్యక్షుడు ఇక్బాల్, నాయకులు కుసుమ సారంగపాణి, మార్త భాస్కర్, ముల్క సురేష్, లడ్డు సురేష్, కిషోర్, రవి కుమార్, యోగి, తదితరులు పాల్గొన్నారు.

అరూరి రమేష్‌కు నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ ఇటీవల మరణించగా శనివారం పర్వత గిరి కి చెందిన పలు పార్టీల నాయకులు వారి స్వగ్రా మమైన ఉప్పుగల్ గ్రామానికి వెళ్లి అరూరి రమేష్‌ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కే.యాకుబ్ పాషా, బీఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ రాపాక మధు, పల్లె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు..

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పై వర్ధన్నపేట పట్టణం కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ వద్ద మండల పార్టీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కొండేటి అనిత, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వర్‌రావు, నంపెల్లి యాకయ్య, పెద్దురి రాజు, బొంపెల్లి దేవేందర్‌రావు, వీకే రాజు, విష్ణు, సోమిరెడ్డి, ఎలిషాల రాకేష్, మల్లెపాక అనిల్, కొండేటి బాబు, ఆకోజు సాంబయ్య, కొండేటి మధు, మణికంఠ, మహంత్, దినేష్, నజీర్, వేణు, చందు, కొండేటి శ్రీనివాస్, శివ, అజయ్, రాజశేఖర్, ఎల్లస్వామి, సాంబయ్య, నాగరాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి..

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-వరంగల్



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నరసింహారెడ్డి అన్నారు. వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్సీ, ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి టీఎస్ యూటీఎఫ్ వరంగల్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఉపాధ్యాయ, అధ్యాపకులను విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీగా నిజాయితీ, నిబద్ధతతో గత ఆరు సంవత్సరాలుగా పలు సందర్భాల్లో శాసన మండలిలో ఉపాధ్యాయ సమస్యల ప్రస్తా వన చేస్తూ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తూ ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలియజేశారు. ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్, ఎంఈవో, డిప్యూటీ ఈవో పదోన్నతులు, రానున్న రోజుల్లో ఉపాధ్యాయ పదోన్నతులు ఇవ్వాలని, ప్రాతినిధ్యం చేసి సమస్యల పరిష్కారానికి ముందుంటానని తెలియజేశారు. సమస్యల పరిష్కారానికి పని చేస్తున్నానన్నారు. ఈకుబేర్‌లో పెండింగ్ లో ఉన్న జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, టీఎస్ జీఎల్ఐ మెచ్యూరిటీ, సరెండర్, తదితర బిల్లులు, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఎల మంజూరుకు, పీఆర్సీ అమలుకు కృషి చేస్తున్నానని, గెలిపిస్తే భవిష్యత్తులో అదే విధంగా పని చేస్తానని తెలియజేశారు. కేజీబీవీ ఉపాధ్యా యులకు మినిమం టైమ్ స్కేలు వర్తింపచేయడం, గురుకులాల పని వేళల మార్పుకు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు, హెల్త్ కార్డుల మంజూరు, కేర్ టేకర్లను నియమించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ విద్యారంగ పటిష్టతకు నిస్వార్థం, నిబద్ధతతో, నికరంగా ఉపాధ్యాయ-అధ్యాపకుల పక్షం నిలబడతానని మరోసారి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో టీఎస్ యూటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సి.సుజన్ ప్రసాద్ రావు, జిల్లా కార్యదర్శులు పాక శ్రీనివాస్, రవూఫ్, గుండు కరుణాకర్, నామోజు శ్రీనివాస్, పోశాల కుమార స్వామి, మల్సూర్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.



నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమ తులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.బల్దియా పరిధిలోని హనుమకొండ, వరంగల్ ప్రాంతాలలో నిర్మాణాల అనుమతుల మంజూరు కోసం దర ఖాస్తులు సమర్పించిన నేపథ్యం లో కమిషనర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. భవన నిర్మాణ అనుమతుల కోసం హన్మకొండ పరిధి లో హంటర్ రోడ్, కాకతీయ యునివర్సిటీ సమీపం లోగల శ్రీ సాయినగర్ కాలనీ వరంగల్ పరిధి మెట్ల బావి ఆరేపల్లి ప్రాంతాలలో కమిషనర్ పర్యటించి కొలతలు వేసి పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడెకర్, ఏసీపీ రజిత తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ - పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ కు చెందిన బుర్ర ఎల్లయ్య శనివారం వృత్తిలో భాగంగా రోజు వారీగా వెళ్ళారు. తాటి చెట్టు ఎక్కే క్రమం లో ప్రమాదవశాత్తు జారిపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. బాధితుడికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించాలని కోరారు.

యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-నెక్కొండ

మద్యానికి బానిసైన యువకుడిని తండ్రి మందలించడంతో కెనాల్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నెక్కొండ మండలం బొల్లికొండలో శనివారం జరిగింది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బొల్లికొండకు చెందిన భూక్య వినోద్(26) డెకరేషన్ చేసుకుంటూ మద్యానికి బానిసయ్యారు. యువకుడిని తండ్రి మందలించడంతో గ్రామంలోని కెనాల్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తండ్రి మాను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

చిరు వ్యాపారాల తోనే ఆర్థిక ప్రగతి

జేడీ ఫౌండేషన్ కన్వీనర్ కవితా రెడ్డి

నవతెలంగాణ - పర్వతగిరి



చిరు వ్యాపారాలతోనే ఆర్థిక ప్రగతి పొందవచ్చని జేడీ ఫౌండేషన్ కన్వీనర్ కవితా రెడ్డి అన్నారు. మం డలం లోని కల్లెడ లో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఉపాధి భరోసా కార్యక్రమం లో భాగంగా శనివారం నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడు బుర్కి అశోక్ కు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఉపాధి భరోసా ద్వారా జీవనోపాధి కొరకు చెప్పుల షాపును ఆమె ప్రారంభించారు. అలాగే మండలం లోని ఏనుగల్లుకు చెందిన నిరుపేద వితంతువు మంద రేణుకకు చేపల అమ్మకం షాపును ఆమె ప్రారంభించారు. సందర్భంగా ఆమెకు స్థానిక ప్రజలు, లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ టీం సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సఖి సెంటర్ సేవలపై అవగాహన

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని అరవయ్యపల్లి, దస్తగిరిపల్లి గ్రామాలలో గ్రామైక్య మహిళ సంఘాల సభ్యులతో సఖి సెంటర్ నిర్వాహకులు సఖి సెంటర్ సేవలపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సఖి సెంటర్ కేసు వర్కర్ స్వప్న, తిరుమల మాట్లాడుతూ సఖి కేంద్రం, మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ, సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తుందన్నారు. మహిళలకు, పిల్లలకు అందించే సేవలను వివరించారు మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నిర్వహిస్తున్నాయని, తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్, న్యాయ సహాయం, వైద్య సహాయం, తాత్కాలిక ఉచిత వసతి సేవలను 24 గంటలు అందుబాటులో ఉంటూ మహిళలకు, పిల్లలకు అందిస్తున్నదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్181ను సంప్రదిస్తే రెస్క్యూ చేయడం జరుగుతుందన్నారు. సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న హింస వాటికి కారణాలు, మహిళల బాలికల హక్కులు, చట్టాల గురించి, గృహహింస చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, పోక్సో చట్టం వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏపీఎం సునీత, సీసీ పద్మ, వివోఏ మొగిలి, అనసూయ, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.